# తెలంగాణ ముచ్చట్లు


TELANGANA MUCHATLU

TELTEL/2023/88710

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

తెలుగు దిన పత్రిక

వరంగల్ | మంగళవారం-08- జూలై - 2025 | సంపుటి : 3 | సంచిక : 42 | పేజీలు - 8 | వెల : రూ 5 | www.telanganamuchatlu.in


## గ్రూప్-1 పిటిషన్లపై ముగిసిన వాదనలు

- తీర్పును రిజర్వ్ చేసిన హైకోర్టు

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు): గ్రూప్-1 అంశంపై తెలంగాణ హైకోర్టు సోమవారంతో వాదనలు ముగిశాయి. న్యాయమూర్తి జస్టిస్ నామవరపు రాజేశ్వర్‌రావు తీర్పును రిజర్వ్ చేశారు. గ్రూప్-1 అంశంపై సుదీర్ఘంగా వాదనలు సాగాయి. మూల్యాంకనంలో అక్రమాలు జరిగాయని పలువురు అభ్యర్థులు పిటిషన్లు దాఖలు చేశారు. మెయిన్స్ పత్రాలు పునః మూల్యాంకనం చేయాలని, మూల్యాంకనం చేయకపోతే మళ్లీ పరీక్షలు పెట్టాలని పిటిషనర్లు కోరారు. గతంలో గ్రూప్-1 నియామకాలపై స్టే ఇచ్చిన న్యాయమూర్తి రాజేశ్వర్‌రావు స్టే ఇచ్చిన విషయం తెలిసిందే. అదే సమయంలో స్టే ఎత్తివేయాలంటూ గ్రూప్-1కి ఎంపికైన పిటిషన్లు వేశారు. నియామకాలు పారదర్శకంగా జరిగాయని టీజీపీఎస్సీ న్యాయవాది నిరంజన్‌రెడ్డి కోర్టుకు తెలిపారు. వాదనలు ఏమైనా మిగిలి ఉంటే రాతపూర్వకంగా సమర్పించాలని న్యాయమూర్తి ఆదేశించారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిటిషన్‌పై విచారణ పూర్తి

- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై నమోదైన పరువు నష్టం కేసులో కీలక పరిణామం
- కేసు కొట్టివేయాలన్న పిటిషన్‌పై హైకోర్టులో ముగిసిన వాదనలు
- ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం.. తీర్పును రిజర్వ్ చేస్తున్నట్లు ప్రకటన



2లో..

## స్వర్ణకారులపై వేధింపులు మానుకోవాలి

- కేసులకు భయపడి స్వర్ణకారులు ఆత్మహత్యలు చేసుకోవద్దు
- ఎమ్మెల్సీ కవిత



హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు): పోలీసులు స్వర్ణకారులను వేధించడం మానుకోవాలని ఎమ్మెల్సీ కవిత అన్నారు. కేసులకు భయపడి స్వర్ణకారులు ఆత్మహత్యలు చేసుకోవద్దని కోరారు. బంగారం వృత్తి చేసుకునే వారికి సర్కారు రుణాలు ఇవ్వాలని, కార్పోరేట్ సంస్థల తో పోటీపడేలా విశ్వకర్మల కు చేయూతనివ్వాలని డిమాండ్ చేశారు. ఇటీవల కాలంలో వరుసగా జరుగుతున్న స్వర్ణకారుల ఆత్మహత్యలు కలిచి వేస్తున్నాయని కవిత ఆవేదన వ్యక్తంచేశారు.

మిగతా 2లో..

## సీతక్క రాజీనామా చేయాలని కేటీఆర్ డిమాండ్



హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు): బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి, గండ్ర వెంకటరమణతో పాటు నాయకులు, కార్యకర్తలపై పోలీసుల దౌర్జన్యాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్య దేశంలో శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు కూడా లేదా అని ప్రశ్నించారు. మంత్రి సీతక్క అనుచరుల వేధింపులతో ఆత్మహత్య చేసుకున్న చుక్క రమేశ్ మృతికి నిరసనగా బీఆర్ఎస్ చేస్తున్న శాంతియుత ఆందోళనను పోలీసులు అడ్డుకోవడం అప్రజాస్వామికం అని మండిపడ్డారు.

మిగతా 2లో..

# తెలంగాణ మహిళలు ప్రపంచంతో పోటీ పడుతున్నారు

- ప్రకృతిని మనం కాపాడితేనే.. ప్రకృతి మనల్ని కాపాడుతుంది
- అమ్మ పేరుతో ఒక మొక్కను నాటాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపు
- అమ్మలు కూడా పిల్లల పేరుతో ఓ మొక్కను నాటాలి : సీఎం రేవంత్‌రెడ్డి






హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు): ప్రకృతిని మనం కాపాడితేనే.. ప్రకృతి మనల్ని కాపాడుతుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. 'వనమే మనం మనమే వనం' అని పెద్దలు చెప్పారని గుర్తు చేసుకున్నారు. ఈ ఏడాది 18 కోట్ల మొక్కలు నాటాలని తమ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని చెప్పుకొచ్చారు. అమ్మ పేరుతో ఒక మొక్కను నాటాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారని గుర్తుచేశారు. అమ్మలు కూడా పిల్లల పేరుతో ఓ మొక్కను నాటాలని సూచించారు సీఎం రేవంత్‌రెడ్డి. ప్రతీ ఇంట్లో కనీసం రెండు మొక్కలు నాటాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. మీ పిల్లల్లాగే వాటిని సంరక్షిస్తే తెలంగాణ రాష్ట్రమంతా పచ్చదనంతో నిండిపోతుందని ఉద్ఘాటించారు. ఇవాళ (సోమవారం) ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో వనమహోత్సవం 2025 కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రుద్రాక్ష మొక్కను నాటి వనమహోత్సవాన్ని సీఎం ప్రారంభించారు.

మిగతా 2లో..

## ఓట్ల కోసమే ప్రభుత్వం రైతుబంధు నిధులు విడుదల చేస్తోంది

- కేసీఆర్ నాట్ల మధ్య.. రేవంత్ ఓట్ల మధ్య రైతుబంధు ఇస్తున్నారని వ్యాఖ్య
- గ్రామాల్లో ఎరువులు, యూరియా కొరత తీవ్రంగా ఉందని వెల్లడి
- ఎన్నికల్లో ఇచ్చిన 420 హామీలను ప్రభుత్వం విస్మరించిందని విమర్శ



హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు): తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలనను గాలికొదిలేసిందని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. కేవలం పంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకునే ప్రభుత్వం ఇప్పుడు రైతుబంధు నిధులను విడుదల చేస్తోందని ఆయన ఆరోపించారు. సోమవారం నాడు హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన గత బీఆర్ఎస్ పాలనను ప్రస్తుత ప్రభుత్వంతో పోలుస్తూ విమర్శలు గుప్పించారు. "కేసీఆర్ రైతుల అవసరాలు గుర్తించి నాట్లకు, నాట్లకు మధ్య రైతుబంధు ఇచ్చారు.

మిగతా 2లో..



## క్రీడా వసతుల అభివృద్ధికి నిధులు ఇవ్వండి

- కేంద్ర క్రీడాశాఖ మంత్రితో సీఎం రేవంత్ భేటీ
- తెలంగాణలో జాతీయ క్రీడలు నిర్వహించాలని విజ్ఞప్తి
- 'ఖేలో ఇండియా', '40వ జాతీయ క్రీడలు' రాష్ట్రానికి కేటాయించాలని కోరిక
- క్రీడాకారులకు రైలు ఛార్జీల రాయితీ పునరుద్ధరించాలని డిమాండ్

న్యూఢిల్లీ (తెలంగాణ ముచ్చట్లు): ఢిల్లీ పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిజీబిజీగా ఉన్నారు. కేంద్ర క్రీడలు, కార్మికశాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయతో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అభివృద్ధి అంశాలపై చర్చించారు.

మిగతా 2లో..

## ఒకే ఒక అస్తికయినా ఇవ్వండి

- ఇంకా లభించని 8 మంది కార్మికుల మృతదేహాలు
- కుటుంబ సభ్యుల ఆవేదన అంతా ఇంతా కాదు

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు): సిగాచి పరిశ్రమ లాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకూడదు. ఎక్కడి నుంచో పొట్టకూటి కోసం వచ్చిన కార్మికులు అగ్నికి ఆహుతి అయ్యారు. చెట్టంత మనిషిని, చివరికి మాంసం ముద్దలాగా ఓ చిన్న పెట్టెలో పెట్టి ఇస్తే ఆ కుటుంబ సభ్యుల ఆవేదన అంతా ఇంతా కాదు.

మిగతా 2లో..





## అవసరమైన మెడిసిన్స్ సిద్ధంగా ఉంచుకోవాలి

- భవిష్యత్‌ని దృష్టిలో పెట్టుకొని..
- అత్యాధునిక టెక్నాలజీతో కూడిన ఎక్విప్‌మెంట్ కొనుగోలు చేయాలి
- వైద్యశాఖ అధికారులతో మంత్రి దామోదర రాజనరసింహ సమీక్ష

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు): కొత్త టిమ్స్ హాస్పిటల్స్, వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో మెడికల్, డయాగ్నస్టిక్స్ ఎక్విప్‌మెంట్, ఫర్నీచర్ త్వరగా కొనుగోలు చేయాలని ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. భవిష్యత్‌ని దృష్టిలో పెట్టుకొని, అత్యాధునిక టెక్నాలజీతో కూడిన ఎక్విప్‌మెంట్ కొనుగోలు చేయాలని సూచించారు.

3లో..



## రాష్ట్రంలో మహిళల సక్షేమానికి పెద్దపీట

- తెలంగాణ మహిళలకు మరో శుభవార్త
- స్టాంప్ డ్యూటీ నుంచి వారికి మినహాయింపు యోచన
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

2లో..

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లిపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# తెలంగాణ మహిళలు ప్రపంచంతో పోటీ పడుతున్నారు

(మొదటి పేజీ తరువాయి)

ఈ కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ, వేం నరేందర్ రెడ్డి. పీసీసీఎఫ్ డా. సువర్ణ, ఇతర అటవీ అధికారులు పాల్గొన్నారు. అనంతరం అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. ఈ సందర్భంగా మీడియాతో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. మహిళలను ప్రోత్సహిస్తూ తమ ప్రభుత్వం ముందుకు వెళుతోందని సీఎం రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. సోలార్ ప్లాంట్ల ఏర్పాటు, ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ బాధ్యతను ఆడబిడ్డలకు అప్పగించామని గుర్తుచేశారు. ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడమే కాదని.. ఆర్టీసీకి వెయ్యి బస్సులను అద్దెకు ఇచ్చేలా ప్రోత్సహించి వారిని బస్సులకు యజమానులను చేశామని పేర్కొన్నారు. హైటెక్ సిటీలో విప్రో, మైక్రోసాఫ్ట్ సంస్థలు ఉండేచోట మహిళా సంఘాలు



తయారు చేసిన వస్తువులను మార్కెటింగ్ చేసుకునే సదుపాయం కల్పించామని వెల్లడించారు. తెలంగాణ మహిళలు ప్రపంచంతో పోటీ పడుతున్నారని చెప్పుకొచ్చారు. మహిళా సంఘాలు తయారు చేసిన వస్తువులను చూసి మిస్‌వరల్డ్ పోటీదారులు అభినందించారని పేర్కొన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఉద్ఘాటించారు సీఎం రేవంత్‌రెడ్డి. తెలంగాణ రాష్ట్రంలో వెయ్యి బస్సులకు మహిళలు యజమానులు అయ్యారని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. మహిళల అభివృద్ధి కోసం ప్రణాళికలు సిద్ధం చేశామని పేర్కొన్నారు. హై టెక్ సిటీ పక్కన మహిళా శక్తి భవన్ నిర్మించామని గుర్తుచేశారు. ఐకేపీ సెంటర్ల ద్వారానే వడ్ల కొనుగోలు జరుగుతోందని తెలిపారు. గత కేసీఆర్ ప్రభుత్వం ఆడబిడ్డలను పట్టించుకోలేదని విమర్శించారు. గత ప్రభుత్వంలో ఐదేళ్ల వరకు మంత్రివర్గంలో మహిళలు లేరని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల్లో మహిళా రిజర్వేషన్ తెచ్చిందే కాంగ్రెస్ అని ఉద్ఘాటించారు. త్వరలోనే చట్టసభల్లో కూడా మహిళలకు 33శాతం రిజర్వేషన్ రాబోతుందని ప్రకటించారు. 51 అసెంబ్లీ స్థానాలు మహిళలకు రిజర్వ్ కానున్నాయని చెప్పుకొచ్చారు.



# క్రీడా వసతుల అభివృద్ధికి నిధులు ఇవ్వండి

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణలో క్రీడా యూనివర్సిటీ, ఖేలో ఇండియాపై చర్చించినట్లు సమాచారం. తెలంగాణ వేదికగా అనేక క్రీడలు నిర్వహించాలని కేంద్ర క్రీడా శాఖ మంత్రికి వినతి చేశారు. రాష్ట్రంలో క్రీడలకు ఏ విధంగా ప్రాచుర్యం కల్పిస్తున్నామనే విషయాన్ని తెలిపారు. క్రీడలు సంబంధించి అనేక స్టేడియంలతో పాటు వివిధ రకాల ఏర్పాట్లు చేస్తున్నట్లు కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు సీఎం. గతంలో కూడా పలు అంశాలపై కేంద్రమంత్రికి ముఖ్యమంత్రి పలు వినతి పత్రాలను అందజేశారు. జాతీయ, అంతర్జాతీయ క్రీడల నిర్వహణకు తెలంగాణలో మౌలికంగా వసతులు ఉన్నాయని.. అలాగే 2002 2003లో జరిగి ఏషియన్ గేమ్స్‌కు సంబంధించి ఆనాడు ఏ విధంగా హైదరాబాద్ వేదికగా మారిందనే విషయాన్ని కేంద్రమంత్రికి తెలియజేశారు. క్రీడా పరంగా రాష్ట్రాన్ని ఏ విధంగా ముందుకు తీసుకెళ్తున్నామనే విషయాన్ని కేంద్రమంత్రి మన్సుఖ్ మాండవీయకు సీఎం వివరించినట్లు తెలుస్తోంది. ఈ సమావేశంలో ఢిల్లీలోని తెలంగాణ భవన్ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి జితేందర్ రెడ్డి, ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి పలువురు అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశం అనంతరం మరికొంత మంది కేంద్ర మంత్రులతో కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం అవనున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించనున్నట్లు సమాచారం.అదేవిధంగా, జాతీయ క్రీడల్లో పాల్గొనేందుకు వెళ్లే క్రీడాకారులకు గతంలో రైలు ఛార్జీల్లో అందిస్తున్న రాయితీని పునరుద్ధరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనివల్ల దేశవ్యాప్తంగా ఎందరో క్రీడాకారులకు ప్రయోజనం చేకూరుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి విజ్ఞప్తులపై కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిటిషన్‌పై విచారణ పూర్తి

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై నమోదైన పరువు నష్టం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసుకు సంబంధించి ఆయన హైకోర్టులో దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై సోమవారం వాదనలు ముగిశాయి. ఇరుపక్షాల వాదనలను నమోదు చేసుకున్న న్యాయస్థానం, తుది తీర్పును రిజర్వ్‌లో ఉంచింది. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన కొన్ని వ్యాఖ్యలపై బీజేపీ నేత వాసం వెంకటేశ్వర్లు పరువు నష్టం కేసు దాఖలు చేశారు. కింది కోర్టులో విచారణలో ఉన్న ఈ కేసును కొట్టివేయాలని కోరుతూ రేవంత్ రెడ్డి తరఫు న్యాయవాది హైకోర్టులో పిటిషన్ వేశారు. దీనిపై సోమవారం విచారణ చేపట్టిన ధర్మాసనం, వాదనలు పూర్తవడంతో తీర్పును రిజర్వ్ చేస్తున్నట్లు వెల్లడిరచింది.




# స్వర్ణకారులపై వేధింపులు మానుకోవాలి



(మొదటి పేజీ తరువాయి)

విశ్వకర్మ వృత్తుల వారు యావత్ దేశానికే ఊపిరి పోస్తున్నారని, కార్పొరేట్ సంస్థల ప్రవేశంతో ఆయా వృత్తులకు ఆదరణ తగ్గిపోయిందని అన్నారు. క్రమేణ వృత్తిపని చేస్తున్న వారికి ఉపాధి లేకుండా పోతోందని, వారి జీవనం నడవడమే ఇబ్బందికరంగా మారిందని ఆవేదన వెలిబుచ్చారు.

మన దేశంలో బంగారానికి ఎంతో ప్రాధాన్యత ఉందని, నగలను ఎంతో పవిత్రంగా చూస్తారని, కేవలం స్వర్ణకారులే కాకుండా ఇతర కులాల వారు కూడా ఈ వృత్తిని ఉపాధిగా మార్చుకున్నారని, మహిళగా మెట్టెలు, మంగళసూత్రాలు చేయించాలంటే స్వర్ణకారుడి దగ్గరికి వెళ్తామే తప్ప పెద్దపెద్ద షాపులకు వెళ్లమని ఎమ్మెల్సీ కవిత అన్నారు. భారతీయులు పవిత్రంగా భావించే బంగారు, వెండి ఆభరణాలు తయారు చేసే స్వర్ణకారులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని చెప్పారు. దొంగ బంగారం కొన్నారని పోలీసులు స్వర్ణకారులపై కేసులు పెట్టి వేధిస్తున్నారని, ఆ బంగారం అమ్మిన దొంగలను మాత్రం పట్టుకోలేకపోతున్నారని విమర్శించారు. పోలీసుల వేధింపులు తట్టుకోలేక కొందరు స్వర్ణకారులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, ఎలాంటి పరిస్థితులు వచ్చినా ఎదుర్కోవాలే తప్ప ఆత్మహత్యలు పరిష్కారం కాదని అన్నారు. తాను నిజామాబాద్ ఎంపీగా ఉన్న సమయంలో స్వర్ణకారులను పోలీసులు ఇబ్బంది పెట్టకుండా చర్యలు తీసుకున్నానని గుర్తుచేశారు. స్వర్ణకారులను వేధింపులకు గురిచేస్తున్న 411 చట్టానికి సవరణలు చేయాలని డిమాండ్ చేస్తున్నానని, ఏపీలోనూ 411 చట్టం కింద కేసులు పెట్టి స్వర్ణకారులను వేధిస్తున్నారని కవిత తెలిపారు. ఎమ్మెల్సీగా, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలిగా, బీసీల కోసం ఉద్యమిస్తున్న నాయకురాలిగా ఈ చట్టం సవరణ కోసం పోరాడుతానని ఆమె హామీ ఇచ్చారు.

# ఓట్ల కోసమే ప్రభుత్వం రైతుబంధు నిధులు విడుదల చేస్తోంది

(మొదటి పేజీ తరువాయి)

కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఓట్లకు, ఓట్లకు మధ్య రైతుబంధు ఇస్తోంది'' అని ఆయన ఎద్దేవా చేశారు. ఇది పూర్తిగా రాజకీయ లబ్ధి కోసమేనని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావిస్తూ, గ్రామాల్లో ఎరువులు, యూరియా కొరత తీవ్రంగా ఉందని హరీశ్ రావు అన్నారు. ప్రభుత్వం రైతుల అవసరాలను పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ 420 హామీలు ఇచ్చిందని, అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు.



ప్రభుత్వ వైఫల్యాల వల్ల పాలన కుంటుపడిరదని ఆయన ఆరోపించారు.

# సీతక్క రాజీనామా చేయాలని కేటీఆర్ డిమాండ్

(మొదటి పేజీ తరువాయి)

పోలీస్ యాక్ట్ పేరుతో బీఆర్ఎస్ శాంతియుత నిరసనను అడ్డుకున్న ములుగు పోలీసులు, కాంగ్రెస్ నేతల పర్యటనకు మాత్రం పర్మిషన్ ఇవ్వడం చూస్తుంటే కొంతమంది పోలీసులు ఆ పార్టీకి తొత్తుల్లాగా పనిచేస్తున్నారన్న సంగతి అర్థం అవుతుందని కేటీఆర్ అన్నారు. నిన్న అర్ధరాత్రి నుంచే ములుగు నియోజకవర్గం వ్యాప్తంగా గ్రామాలపై దొంగల లెక్క విరుచుకుపడ్డ పోలీసులు, బీఆర్ఎస్ కార్యకర్తలు, నేతలను అక్రమంగా అరెస్ట్ చేయడం ఏం పోలీసింగ్ అని కేటీఆర్ మండిపడ్డారు. ఎవరి ఆదేశాల మేరకు దౌర్జన్యంగా ఇళ్లలోకి దూరి 2 వేల మంది బీఆర్ఎస్ కార్యకర్తలను అరెస్ట్ చేశారో ములుగు పోలీసులు చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ కార్యకర్తలను వేధిస్తున్న కొంతమంది పోలీసులకు న్యాయస్థానాల్లో చివాట్లు పడుతున్నా ఇంకా సోయి రావడం లేదన్ని విమర్శించారు.

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లాగా వ్యవహరిస్తున్న కొంతమంది పోలీసులు రాబోయే రోజుల్లో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని కేటీఆర్ హెచ్చరించారు. ములుగు నియోజకవర్గంలో తన సొంత రాజ్యాంగం అమల్లో ఉందని భ్రమిస్తున్న మంత్రి సీతక్క, ఇప్పటికైనా పద్ధతి మార్చుకోవాలని హితవు పలికారు. ఇసుక అక్రమ రవాణా పేరుతో సీతక్క చేస్తున్న ఇల్లీగల్ దందాల గురించి ములుగులో ఉన్న చిన్నా, పెద్దా అందరికి



తెలిసిపోయిందన్నారు. ఫారెస్ట్ అధికారులను ముందటపెట్టి గిరిజనులపై చేయిస్తున్న దాష్టీకాలను సీతక్క తక్షణం ఆపేయాలని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలకే ఇందిరమ్మ ఇళ్లు కేటాయించడంతో పాటు ఆ అన్యాయాన్ని ప్రశ్నించిన చుక్క రమేశ్‌ను తన అనుచరులతో వేధించిన సీతక్క తక్షణం మంత్రి పదవికి రాజీనామా చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

తాము వేసుకున్నది కాంగ్రెస్ కండువా కాదు, ఖాకీ యూనిఫాం అని ఇప్పటికైనా పోలీసులు గ్రహించి బుద్ధితెచ్చుకుని చుక్క రమేశ్ చావుకు కారణమైన సీతక్క అనుచరులపై కేసు నమోదు చేయాలాని కేటీఆర్ అన్నారు. లేకుంటే బీఆర్ఎస్ తరుపున పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు. ములుగు జిల్లాలో సీతక్క చేస్తున్న అన్యాయాలకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ పార్టీ నాయకత్వం పోరాటాన్ని కొనసాగిస్తుందని కేటీఆర్ స్పష్టం చేశారు.

# ఒకే ఒక అస్తికయినా ఇవ్వండి

(మొదటి పేజీ తరువాయి)


సిగాచి ప్రమాదంలో ఆప్తులను కోల్పోయిన వారి వేదన మాటల్లో వర్ణించలేం. మరణించిన వారిని కడసారి చూసుకునే అవకాశమూ దక్కలేదని చాలా మంది తల్లిడిల్లుతున్నారు. ఇప్పటి వరకు 42 మంది చనిపోయారని అధికారులు ప్రకటించారు. వీరిలో అత్యధికుల మృతదేహాలను వస్త్రాల్లో కట్టి ఇచ్చేశారు. ముఖాలనూ గుర్తుపట్టలేని పరిస్థితి ఉండటంతో.. అలాగే తీసుకెళ్లి అంత్యక్రియలు చేశారు. ఈ ప్రమాదంలో ఆచూకీ గల్లంతయిన తొమ్మిది మందికి సంబంధించి కేవలం ఎముకలు, ఇతరత్రా అవశేషాలు మాత్రమే దొరికాయి. ఒకే ఒక్క అస్తిక ఇచ్చినా, అంత్యక్రియలు నిర్వహించి, వారి ఆత్మలు శాంతించేలా చూస్తామని కుటుంబసభ్యులు రోదిస్తూ వేడుకుంటున్నారు. ప్రమాదస్థలిలోని శిథిలాలను అధికారులు జల్లెడ పట్టారు. మట్టిని కూడా తవ్విపోశారు. ఎట్టకేలకు పదుల సంఖ్యలో ఎముకలు, ఇతర అవశేషాలను సేకరించారు. డీఎన్ఏ పరీక్షలకు పంపారు. ఆ ఫలితాలను రక్తసంబంధీకుల డీఏఎన్ తో మ్యాచ్ చేస్తున్నారు. తొమ్మిది మంది ఆచూకీ దొరక్కపోగా.. వారిలో కేవలం ఒకే ఒక్కరి డీఎన్?ఏ అవశేషాలతో సరిపోయింది. దొరికిన ఎముక యూపీకి చెందిన చికెన్ సింగ్ దేనని అధికారులు ప్రకటించారు. మిగతా ఎనిమిది మంది గురించి నిర్ధారించాల్సి ఉంది. ప్రమాదస్థలిలో సేకరించిన అవశేషాలు, ఎనిమిది మంది కుటుంబసభ్యుల నుంచి రెండు దఫాలుగా తీసుకున్న బ్లడ్ శాంపిల్స్ కు సంబంధించిన విశ్లేషణ కొనసాగుతోంది. 'ఏదో ఒక గురుతు ఇవ్వండి. ఒకే ఒక్క అస్తికయినా మాకు చాలు. మా కుటుంబసభ్యుడిని తలచుకొని తనివితీరా ఏడుస్తాం. అలా కాకుండా చనిపోయారని ప్రకటిస్తే, ఆ వేదన మేం భరించలే'మంటూ వారి కుటుంబ సభ్యులు, బంధువులు చెబుతున్నారు.



# రాష్ట్రంలో మహిళల సక్షేమానికి పెద్దపీట

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణలో మహిళల అభివృద్ధిపై స్పెషల్ ఫోకస్ పెట్టిన రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మరో గుడ్ న్యూస్ చెప్పింది. ఇప్పటికే మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుండగా తాజాగా మరో సంచలన నిర్ణయం దిశగా అడుగులు వేస్తోంది. రాష్ట్రంలో మహిళల సక్షేమానికి పెద్దపీట వేస్తూ కొత్త స్టాంపు డ్యూటీ చట్టాన్ని రూపొందించేందుకు కసరత్తు చేస్తున్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రకటించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరాక రెవెన్యూ శాఖ ప్రక్షాళనపై సీఎం రేవంత్‌రెడ్డి దృష్టి సారించారు. ఈ క్రమంలో గతంలో ఉన్న ధరణి స్థానంలో భూభారతి చట్టాన్ని తీసుకువచ్చారు. ఇదే క్రమంలో తాజాగా మరొక సంచలన నిర్ణయం తీసుకునేందుకు తెలంగాణ సర్కార్ ముందుకు కదులుతోంది. ఈ కొత్త సవరణ బిల్లును రాబోయే శాసనసభ సమావేశాలలో ప్రవేశపెట్టనున్నట్టు మంత్రి ప్రకటించారు. కొత్త సవరణ బిల్లులో మహిళా సాధికారతను ప్రోత్సహించే దిశగా వారికి స్టాంప్ డ్యూటీ తగ్గించే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుందని మంత్రి పొంగులేటి వెల్లడిరచారు. అయితే ప్రస్తుతం పాత, కొత్త అపార్టుమెంట్లలోని ఫ్లాట్ లకు స్టాంప్ డ్యూటీ ప్రస్తుతం ఒకే విధంగా ఉంది. పాత అపార్టుమెంట్లకు రిజిస్ట్రేషన్ తేదీలను పరిగణలోకి తీసుకొని స్టాంప్ డ్యూటీ ని తగ్గించే ఆలోచనలో



ఉన్నామని మంత్రి ప్రకటించారు. దీనికి సంబంధించి వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో బిల్లును తీసుకురావడానికి కార్యాచరణ మొదలు పెట్టామని మంత్రి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. భారతీయ స్టాంపు చట్టం 1899 ప్రకారం తెలంగాణ పరిధిలో నాలుగు సెక్షన్లు , 26 ఆర్టికల్స్ ను సవరించే బిల్లను 2021లో శాసనసభ ఆమోదించింది. అనంతరం బిల్లను కేంద్ర ప్రభుత్వ ఆమోదం కోసం పంపారు. ఆ బిల్లుపైన కేంద్రం పలు అభ్యంతరాలను లేవనెత్తింది. కేంద్ర అభ్యంతరాలకు సమాధానం ఇచ్చినప్పటికీ 2023 జనవరిలో సవరణ బిల్లును వాపస్ పంపింది. దీంతో ప్రస్తుత అవసరాలను దృష్టిలో ఉంచుకుని పాతబిల్లు స్థానంలో కొత్త బిల్లును రూపొందిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. ఇక సామాన్య, మధ్యతరగతి ప్రజలపై భారం పడకుండా భూముల ధరల సవరించేందుకు ప్రతిపాదనలను సిద్దం చేయాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి తెలిపారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
మంగళవారం-08- జూలై 2025



# అవసరమైన మెడిసిన్స్ సిద్ధంగా ఉంచుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

సోమవారం తెలంగాణ సచివాలయంలో వైద్యశాఖ అధికారులతో మంత్రి దామోదర రాజనరసింహ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. అనంతరం మీడియాతో మంత్రి దామోదర రాజనరసింహ మాట్లాడారు.

డాక్టర్లు, సిబ్బంది, పేషెంట్ల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఫర్నీచర్ కొనుగోలు చేయాలని మంత్రి దామోదర రాజనరసింహ నిర్దేశించారు. కొత్త హాస్పిటళ్లకు పేషెంట్లు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుందని, ఆ అంచనాలకు తగ్గట్లుగా ఫర్నీచర్, ఎక్విప్‌మెంట్ సరిపడా ఉండాలని దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెడిసిన్ సరఫరాపై వివిధ విభాగాల హెచ్‌వోడీలని అడిగి మంత్రి వివరాలు తెలుసుకున్నారు. అవసరమైన అన్ని మెడిసిన్స్ అందుబాటులో



ఉన్నాయా? లేవా అని డీఎంఈ, వీవీపీ కమిషనర్, డీహెచ్‌ను అడిగారు. సీజనల్ వ్యాధుల కాలం కావడంతో పేషెంట్ల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంటుందని, ఇందుకు అనుగుణంగా మందులు అందుబాటులో ఉంచుకోవాలని మంత్రి ఆదేశించారు. సెంట్రల్ మెడిసినల్ స్టోర్లలో కనీసం మూడు నెలలకు సరిపడా మందులు అందుబాటులో ఉంచుకోవాలని టీజీఎంఎస్ఐడీసీ అధికారులకు సూచించారు మంత్రి దామోదర రాజనరసింహ. ఆయా ఆస్పత్రుల్లో ఉన్న ప్లేట్‌లెట్ సపరేషన్ ఓషన్లు మంచిగా పనిచేస్తున్నాయా లేదా పరిశీలించుకోవాలని మంత్రి దామోదర రాజనరసింహ ఆదేశించారు. టీ డయాగ్నస్టిక్స్ హబ్‌స్‌లో అన్నిరకాల టెస్టులు, స్కాన్లు చేయాలని మంత్రి నిర్దేశించారు. ఒక్క టెస్టు కోసం కూడా పేషెంట్‌ను బయటకు పంపించొద్దని, ప్రతి పీహెచ్‌సీలోనూ టెస్టులు అవసరమైన పేషెంట్ల నుంచి శాంపిల్స్ సేకరించాలని, 24 గంటల్లోగా రిపోర్టులు అందజేయాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. గతేడాది కొత్తగా ప్రతి జిల్లాలోనూ మెడిసినల్ స్టోర్లను ఏర్పాటు చేశామని, ఆయా స్టోర్లకు పర్మినెంట్ బిల్డింగ్స్ నిర్మాణం కోసం తమ ప్రభుత్వం నిధులు కేటాయించిందని మంత్రి గుర్తు చేశారు. అన్ని జిల్లాల్లోనూ బిల్డింగుల నిర్మాణాన్ని ప్రారంభించి, త్వరగా పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. మెడికల్ కాలేజీలు అన్నింటిలోనూ సీటీ స్కాన్ మిషన్లను అందుబాటులోకి తీసుకువచ్చామని, అలాగే అవసరమైన చోట ఎంఆర్ఐ యంత్రాల ఏర్పాటుకు తమ ప్రభుత్వం నిధులు కేటాయించిందని మంత్రి స్పష్టం చేశారు. ఎంఆర్ఐ మిషన్ల కొనుగోలు, ఇన్‌స్టాలేషన్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని మంత్రి దామోదర రాజనరసింహ ఆదేశించారు.





# నేరేడలో ఘనంగా మొహర్రం వేడుకలు

ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:

వందేళ్లకు పైగా చరిత్ర కలిగిన ఖమ్మం జిల్లా చింతకాని మండలం నేరడ గ్రామంలో మొహర్రం వేడుకలు సోమవారం ముగిశాయి. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు పటేల్ ఆలస్యం నరసింహారావు మాట్లాడుతూ గ్రామంలో 100 ఏళ్లకు పైగా సాంప్రదాయ పద్ధతులతో మొహర్రం జరుగుతుందని అన్నారు. ఇక్కడ ప్రధానంగా మొహరం నెలవంక కనబడిన దగ్గర్నుంచి మొహర్రం 10వ రోజు వరకు మద్యం మాంసం ముట్టరు మా గ్రామ ప్రత్యేకత అని అన్నారు. మా గ్రామంలో అన్ని కుల మతాలు బేధాలు లేకుండా ఈ పండుగని ఘనంగా అందరూ కలిసి నిర్వహించుకుంటారు. సోమవారం యౌమి ఆశుర అనగా మొహర్రం 10వ రోజు చివరి రోజు హజరత్ ఇమామే హసన్ హుస్సేన్ బలిదానాలకి గుర్తు చేసుకుంటూ వారి యొక్క ఆకారాలు పిర్ల రూపంలో తయారుచేసి గ్రామ పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఈ ఊరేగింపు కార్యక్రమంలో బెల్లంతో చేసిన పానకాన్ని తీర్థ ప్రసాదాలను పంచిపెట్టారు. ఈ గ్రామంలో ప్రత్యేకంగా అన్ని కులాల వాళ్ళు కలిసిమెలిసి ఈ పండుగ కార్యక్రమంలో పాల్గొన్నారు అని ఆలస్యం నరసింహారావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలస్యం నరసింహారావు పటేల్, మంకెన రమేష్, ఆలస్యం పెద్ద నరసింహారావు, కిలారు భూషయ్య, ఆలస్యం మధు ఆలస్యం ప్రసాద్, ఆలస్యం నాగేశ్వరరావు, వంకాయలపాటి సాయి కృష్ణ, వంకాయలపాటి మాధవ రావు, నున్న తాజుద్దీన్, వడ్డేపూడి కృష్ణ వడ్డెపూడి ముత్తయ్య, ముజావర్ మదార్ సాహెబ్, పులిపాటి ఉపేందర్, అఫ్జల్,సొందు సాహెబ్, జానీ మియా రాంపురం, దూసరి గోపాలరావు, దూసరి నేతాజీ, పంగిడి బుజ్జా, సైదా జగ్గయ్యపేట, కోట బుచ్చలు, పగిలపల్లి శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.



# మాదిగ అమరుల త్యాగాలు మరువలేనివి

- మాదిగలు కులం రద్దుకై దండోరా మోగించాలి.
- తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల నాగేందర్ మాదిగ.

ప్రకాశం,తెలంగాణ ముచ్చట్లు:

మాదిగల ఆత్మగౌరవ ఉద్యమంలో అసువులు బాసిన మాదిగ అమరుల త్యాగాలు మరువలేనివని తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు నాగేందర్ మాదిగ అన్నారు. సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రకాశం జిల్లా ఈదు మూడి గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అమరవీరుల స్థూపానికి నివాళులర్పించి అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి మాట్లాడారు. అమరుల త్యాగాలు మాదిగ అనుబంధకులాల ప్రజల నిర్విరామ పోరాట ఫలితంగానే తెలుగు రాష్ట్రాల్లో వర్గీకరణ సాధ్యమైందన్నారు. వర్గీకరణ ఫలాలను తక్షణమే అమల్లోకి వచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఉద్యోగ భర్తీల్లోనూ మాదిగలకు రిజర్వేషన్ ప్రకారం అమలు చేయాలని డిమాండ్ చేశారు. మాదిగ రిజర్వేషన్స్ ఉద్యమ స్ఫూర్తితో మాదిగ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం ఉద్యమిస్తుందన్నారు. ఎన్నో ఉద్యమాలకు దండోరా మోగించిన మాదిగలు కుల వ్యవస్థ రద్దు కోసం మరోసారి దండోరా మోగించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తక్కెళ్ళపల్లి రాజేందర్, ఉపాధ్యక్షుడు బొల్లెపాక రాజేష్, మైలారపు ప్రేమ్ కుమార్, రాష్ట్ర కార్యదర్శిలు సుక్క అశోక్ , దుబ్బ నాగేష్, అంకగళ్ల కర్ణాకర్, రాష్ట్ర నాయకులు బొట్ల సదానందం,ఏర్పుల మహేష్,కంబాలపల్లి రాములు, మంచాల అనిల్, వల్దాస్ ప్రవీణ్,లంక స్వామి, సిరిసిల్ల అనిల్, కనుకు రవి, పల్లెటి నాగార్జున, నరసింహ పాల్గొన్నారు.

# ప్రముఖ బంజారా వ్యక్తులను ఘనంగా సన్మానించిన బంజారా సంక్షేమ సంఘం, గిరిజన సంఘాలు

హనుమకొండ,తెలంగాణ ముచ్చట్లు:

హనుమాన్ డబ్బాల వద్ద బంజారా సంక్షేమ సంఘం మరియు గిరిజన సంఘాల ఆధ్వర్యంలో హనుమకొండలోని కార్యాలయంలో వరంగల్ నగరానికి చెందిన పలువురు బంజారా ప్రముఖులను ఘనంగా సన్మానించారు. పదోన్నతులు పొందినవారిని, పదవీ విరమణ చేసినవారిని ఈ సందర్భంగా గౌరవించారు.

ప్రభుత్వ ప్రజాపరిషత్ న్యాయవాదిగా నియమితులైన భూక్య వెంకట్రామ్ నాయక్, అదే విభాగంలో నుండి అదనపు సంచాలకుడిగా పదోన్నతి పొందిన దరవత్ శరత్ నాయక్, ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన బి.రాము నాయక్, అదే సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికైన లాల్ నాయక్, చతుర్థ శ్రేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన లునవత్ దాస్య నాయక్, మునిసిపాలిటీలో శుభ్రత తనిఖీ అధికారి పదవిలో పదవీ విరమణ చేసిన కోర్ర ధరమ్ సింగ్, జిసిసి సంస్థలో నిర్వాహకునిగా పదవీ విరమణ చేసిన బి.హరిలాల్, విక్రయ ప్రతినిధిగా పనిచేసిన డి.జగ్రామ్‌లను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమానికి వి.ఎన్. నాయక్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా మండల అభివృద్ధి అధికారి డి.ఎస్. వెంకన్న నాయక్, వలయ సహాయ పోలీసు అధికారి నందిరాం నాయక్, బంజారా సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు పోరిక జవహర్ లాల్ నాయక్, జైసింగ్ రాథోడ్, వాంకుడోత్ వీరన్న నాయక్, బానోత్ జవహర్ లాల్ నాయక్, రామ్ చందర్ నాయక్, తేజావత్ జవహర్ లాల్, కేయూ ప్రొఫెసరు పోరిక రమేష్ నాయక్, ఎస్సీ ఎస్టీ సలహా మండలి సభ్యుడు ఎన్. జవహర్ లాల్, పాడియా గాంగు నాయక్, న్యాయవాది పోరిక సమ్మయ్య నాయక్, పోరిక ఉత్తంకుమార్ నాయక్, న్యాయవాది రాజు నాయక్, న్యాయవాది లావుడియా గోవర్ధన్, రాష్ట్ర రవాణా సంస్థలో గిరిజన ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఎం. రమేష్ నాయక్, విలేఖరి లావుడియా రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# ఆశ్రమ పాఠశాలలో ఉపాధ్యాయుల డిప్యూటేషన్ రద్దు చేయాలి

- జీతం తీసుకునేది స్టేషన్ ఘనపూర్ ఆశ్రమ పాఠశాల
- విధులు నిర్వహించేది హన్మకొండ కోచింగ్ సెంటర్

స్టేషన్ ఘనపూర్,తెలంగాణ ముచ్చట్లు:



గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న రెగ్యులర్ ఉపాధ్యాయులను డిప్యూటేషన్ పై వేరే ఆశ్రమ పాఠశాలలో, కోచింగ్ సెంటర్ల పేరుతో వెళ్లిన ఉపాధ్యాయుల డిప్యూటీషన్ రద్దు చేయాలని బిఆర్ఎస్వీ నియోజకవర్గ ఇంచార్జి లకావత్ చిరంజీవి అన్నారు. అనంతరం స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రంలోని ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడుతూ గత కొన్ని ఏళ్ళ నుండి ఉపాధ్యాయులను డిప్యూటేషన్ పై వేరే చోట పంపడంతో ఇక్కడి విద్యార్థినులు ఇబ్బందులు పడుతుంటే ఐటిడిఏ అధికారులకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఐటిడిఏ అధికారులు తన ఇష్టానుసారంగా ప్రతి సంవత్సరం అడ్జస్ట్మెంట్ పేరుతో ఉపాధ్యాయులను డిప్యూటేషన్ పై పంపడంతో ఆ పాఠశాలలో సబ్జెక్టు బోధించే ఉపాధ్యాయులు లేకపోవడంతో కాంట్రాక్టు పద్ధతిలో టీచర్లను తీసుకోని నామమాత్రపు చదువులు కొనసాగిస్తున్నారని ఐటిడిఏ అధికారుల తీరును తప్పుపట్టారు. ఒకవైపు విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత తీసుకోరావాలని జిల్లా కలెక్టర్ కృషి చేస్తుంటే ఇక్కడ ఐటిడిఏ అధికారులు మాత్రం ఉపాధ్యాయులను డిప్యూటేషన్ పై వేరే చోట పంపిస్తున్నారని వివరించారు. ఆశ్రమ పాఠశాల విద్యార్థులు ఇబ్బందులు పడుతుంటే ఐటిడిఏ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం జరుగుతుందని ఆయన అన్నారు. అధికారులకు పిర్యాదు చేసినా తమకు ఏం పట్టనట్లు ఉంటున్నారని ఆయన తెలిపారు. స్టేషన్ ఘనపూర్ ఆశ్రమ పాఠశాలలో పనిచేయాల్సిన
గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు రాజకీయ, అధికారుల పలుకుబడితో గత కొన్ని ఏళ్లుగా ఐటిడిఏ కార్యాలయంలో, గిరిజన కోచింగ్ సెంటర్లో పనిచేస్తున్నారని ఘనపూర్ ఆశ్రమ పాఠశాలలో లక్షల జీతం తీసుకోని.. కోచింగ్ సెంటర్లో డిప్యూటేషన్ పై పని చేయడం సరికాదన్నారు. జిల్లా కేంద్రంలోని దగ్గర ఉన్న ఆశ్రమ పాఠశాలలు చూసుకొని కొద్దిగా పైరవీలు చేసుకోని డిప్యూటేషన్ పై వెళ్తున్నారని అన్నారు. జూన్ 16 తేదిన జిల్లా కలెక్టర్ గారికి గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఉపాధ్యాయుల డిప్యూటేషన్ రద్దు చేసి వారి స్వంత పాఠశాలలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఉపాధ్యాయులను డిప్యూటేషన్ పై పంపకూడదని ఐటిడిఏ అధికారులను కోరారు. పాఠశాలలో సుమారు 350 మంది విద్యార్థులు ఉన్నారని, కేవలం ఐదుగురు రెగ్యులర్ ఉపాధ్యాయులు ఉన్నారని, కాంట్రాక్టు టిచర్
ఉపాధ్యాయులతో కాలం వెళ్లదీస్తున్నారని వారు అన్నారు. దీంతో విద్యార్థులకు అన్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ విషయంపై పలువురి అధికారులను, ప్రజాప్రతినిధులను కలిసిన స్పందించడం లేదన్నారు.

ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, ఐటిడిఏ అధికారులు స్పందించి విద్యార్థులకు న్యాయం చేయాలని , ఉపాధ్యాయుల డిప్యూటేషన్ రద్దు చేసేంతవరకు విద్యార్థులను సమీకరించి పాఠశాల గేట్ ముందు ఆందోళన నిర్వహిస్తామని ఆయన అన్నారు. వారితో పాటు భూక్యా రవీందర్ పాల్గొన్నారు.

# ఆహార భద్రత కార్డుదారులు అందరూ రేషన్ షాపులలో ఈకెవైసి చేయించుకోవాలి ...


- జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్

ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:

ప్రభుత్వ ఆదేశాలనుసారం ఆహారభద్రత కార్డుదారులు అందరూ రేషన్ షాపులలో ఈకెవైసి చేయించుకోవాలని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

జిల్లాలోని 4,15,905 ఆహార భద్రత కార్డులకు 12,03,943 మొత్తం యూనిట్లకు గాను 9,64,236 యూనిట్లు మాత్రమే ఈకెవైసి చేయించుకున్నారని, మిగిలిన సభ్యులు అందరూ వెంటనే ఈకెవైసి చేయించాలని తెలిపారు.

ఎన్ఫోర్స్మెంట్ స్టాఫ్ తనిఖీలలో ఖమ్మం నగరంలో వాణిజ్య సముదాయాలలో అనగా హోటల్స్, హాస్టల్స్, రెస్టారెంట్లలో గృహ ఉపయోగానికి వాడాల్సిన గ్యాస్ సిలిండర్లను ఉపయోగిస్తున్నట్లు తెలిసి, వారిపై 6 ఏ కేసు నమోదు చేస్తూ గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకొన్నట్లు తెలిపారు. వాణిజ్య అవసరాలకు నాన్ డోమెస్టిక్ సిలిండర్లను ఉపయోగించాలని, లేని యెడల అట్టి వారిపై చట్టరీత్యా చర్యలు చేపట్టనున్నట్లు జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



# వానలు పడాలే

దండిగా వానలు పడాలే
ధరణి మురవాలే
వానలు పడాలే
వాగు వంకలు నిండాలే!!

పచ్చని పైరు పంటలు పండాలే
చెరువులు నిండాలే
చేపలు దండిగా ఉండాలే
బావులు నిండాలే
బాగా పంటలు పండాలే!!

కర్షకుని కష్టాలు తీరాలే
కర్షకుడు కడుపు నిండా తినాలే
ధరణిలో దండిగా పంటలు పండాలే
అవనిలో అందరూ మురవాలే!!

పల్లెలు పచ్చగా ఉండాలే
పశువుల గాసం దొరకాలే
బాగా వానలు పడాలే
బంగారు పంటలు పండాలి
వానతో వ్యవసాయం ముందుకు
సాగాలి
ధరణిలో జనమంతా సంతోషంగా
ఉండాలే !!



దేవులపల్లి రమేశ్
నంగునూర్, సిద్దిపేట జిల్లా
9963701294.

తెలంగాణ
TELANGANA MUCHATLU
ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



# నీట మునిగిన బ్యాంకు కోట్లలో నష్టం అంచనా

**సిమ్లా:** హిమాచల్ ప్రదేశ్‌ను వరదలు ముంచెత్తాయి. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్ర సహకార బ్యాంకు నీట మునిగింది. లక్షల్లో నగదు, లాకర్లలో దాచిన నగలు, విలువైన పత్రాలు పాడైనట్లు భావిస్తున్నారు. దీంతో కోట్లలో నష్టం జరిగినట్లు అంచనా వేస్తున్నారు. మండి జిల్లాలోని తునాగ్‌లో హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంకు చాలా ప్రసిద్ధి. సమీపంలోని పట్టణాలకు చెందిన వందలాది మంది వ్యాపారులు, వేలాది మంది ఖాతాదారులు తమ డబ్బును ఈ బ్యాంకులో డిపాజిట్ చేస్తుంటారు. నగదుతోపాటు నగలు, విలువైన పత్రాలను బ్యాంకు లాకర్లలో దాచుకున్నారు. కాగా, జూన్ 20 నుంచి జూలై 6 వరకు హిమాచల్ ప్రదేశ్‌లో భారీ వర్షాలు కురిశాయి. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్రాన్ని 23 ఆకస్మిక వరదలు ముంచెత్తాయి. వర్షాలు, వరదలకు మండి జిల్లా అతలాకుతలమైంది. ఈ నేపథ్యంలో తునాగ్ మార్కెట్ ప్రాంతంలోని రెండతస్తుల బిల్డింగ్‌లో ఉన్న రాష్ట్ర సహకార బ్యాంకు వరద నీటిలో పూర్తిగా మునిగిపోయింది. నీటి ప్రవాహం ఉధృతికి ఒక షట్టర్ పైకి లేచింది. మరో రెండు షట్టర్లు వంకరపోయాయి. మరోవైపు వరద నీటి వల్ల ఆ బ్యాంకులోని లక్షలాది నగదుతోపాటు లాకర్లలో ఉన్న నగలు, డబ్బు, ఇతర పత్రాలు పాడై ఉంటాయని బ్యాంకు అధికారులు భావిస్తున్నారు. కోట్లలో నష్టాన్ని అంచనా వేస్తున్నారు. దీంతో వ్యాపారులు, కస్టమర్లు ఆందోళన చెందుతున్నారు. వరదల వల్ల ఆ బ్యాంకు నుంచి కొట్టుకుపోయిన విలువైన వస్తువులు చోరీ కాకుండా ఉండేందుకు స్థానికులు అక్కడ కాపలా ఉన్నారు.



# అనుమానాస్పద బోటు కలకలం


మహారాష్ట్ర సముద్రతీరంలో ఓ విదేశీ బోటు కలకలం రేపుతోంది. రాయ్‌గఢ్ జిల్లాలోని రేవ్‌దండాలో గల కొర్లై తీరం సమీపంలో అనుమానాస్పద బోటును భద్రతా సిబ్బంది గుర్తించారు. దీంతో అలర్ట్ అయిన అధికారులు తీర ప్రాంతంలో భద్రతను పెంచారు. రేవ్‌దండాలోని కొర్లై తీరానికి రెండు నాటికల్ మైళ్ల దూరంలో ఈ పడవను భద్రతా సిబ్బంది గుర్తించింది. పడవకు పాకిస్థాన్ గుర్తులు ఉన్నట్లు సమాచారం. అది తీరానికి కొట్టుకొచ్చి ఉండొచ్చని అనుమానిస్తున్నారు. అనుమానాస్పద పడవ గురించి సమాచారం అందుకున్న రాయ్‌గఢ్ పోలీసులు బాంబ్ స్క్వాడ్ బృందంతో అక్కడికి చేరుకొన్నారు. నేవీ, కోస్ట్‌గార్డ్ సిబ్బంది కూడా తీరానికి చేరుకున్నట్లు రాయ్‌గఢ్ పోలీసులు తెలిపారు. ఈ అనుమానాస్పద పడవ ఘటన ముంబై ఉగ్రదాడి ఘటనను గుర్తు చేస్తుండటంతో పోలీసులు, భద్రతా సిబ్బంది హై అలర్ట్ అయ్యారు. తీర ప్రాంతంతోపాటు రాయ్‌గఢ్ జిల్లా వ్యాప్తంగా భద్రతను కట్టుదిట్టం చేశారు. అంతేకాదు ముందుజాగ్రత్త చర్యగా తీరంలో భారీగా పోలీసులను మోహరించారు. ఘటనను గుర్తు చేస్తుండటంతో పోలీసులు, భద్రతా సిబ్బంది హై అలర్ట్ అయ్యారు. తీర ప్రాంతంతోపాటు రాయ్‌గఢ్ జిల్లా వ్యాప్తంగా భద్రతను కట్టుదిట్టం చేశారు. అంతేకాదు ముందుజాగ్రత్త చర్యగా తీరంలో భారీగా పోలీసులను మోహరించారు. కారణంగా పడవ ఉన్న ప్రాంతానికి చేరుకునేందుకు ఆటంకం ఎదురవుతోందని అధికారులు తెలిపారు. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడిరచారు.

# బ్రిక్స్ దేశాలకు ట్రంప్ 'టారిఫ్' హెచ్చరిక

- అమెరికాకు వ్యతిరేకంగా వెళ్తే 10 శాతం అదనపు సుంకాలు
- ట్రంప్ ప్రకటనపై వెంటనే స్పందించిన చైనా
- సుంకాల పోరులో విజేతలు ఉండరన్న డ్రాగన్



బ్రిక్స్ కూటమిలోని దేశాలకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గట్టి హెచ్చరిక జారీ చేశారు. అమెరికా వ్యతిరేక విధానాలను అనుసరించే ఏ దేశంపైనైనా సరే 10 శాతం అదనపు టారిఫ్‌లు విధిస్తామని, ఈ విషయంలో ఎలాంటి మినహాయింపులు ఉండవని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం బ్రెజిల్‌లో బ్రిక్స్ దేశాధినేతల శిఖరాగ్ర సదస్సు జరుగుతున్న సమయంలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ సదస్సులో భారత ప్రధాన మంత్రితో పాటు ఇతర సభ్య దేశాల నేతలు అమెరికా సుంకాల విధానాన్ని పరోక్షంగా ప్రస్తావించిన నేపథ్యంలో ట్రంప్ స్పందన వచ్చింది. ట్రంప్ చేసిన తాజా హెచ్చరికలపై చైనా స్పందించింది. సుంకాల యుద్ధంలో ఎవరూ విజేతలుగా నిలవరని, తాము ఘర్షణను కోరుకోవడం లేదని పునరుద్ఘాటించింది. రక్షణాత్మక వాణిజ్య వైఖరి సరైంది కాదని చైనా పేర్కొంది. గతంలో అమెరికాచైనాల మధ్య తీవ్రమైన వాణిజ్య యుద్ధం నడిచినప్పటికీ, ఆ తర్వాత కుదిరిన ఒప్పందంతో అది తాత్కాలికంగా సద్దుమణిగింది. కాగా, బ్రిక్స్ కూటమిపై ట్రంప్ ఇటీవల కూడా తీవ్ర వ్యాఖ్యలు చేశారు. బ్రిక్స్ దేశాలు డాలర్‌తో ఆడుకోవాలని చూస్తే, వాణిజ్యపరంగా వారిని దెబ్బతీస్తానని బెదిరించారు. "నా హెచ్చరికలతోనే బ్రిక్స్ ప్రతిపాదన బలహీనపడిరది. ఒకవేళ వారు మాకు వ్యతిరేకంగా ముందుకెళితే 100 శాతం సుంకాలు వేస్తాను. అప్పుడు నా దగ్గరకే వచ్చి వేడుకుంటారు" అని ట్రంప్ ఇటీవల వ్యాఖ్యానించారు. బ్రెజిల్, రష్యా, భారత్, చైనా, దక్షిణాఫ్రికాలతో ప్రారంభమైన బ్రిక్స్ కూటమిలో ఇటీవల ఈజిప్టు, ఇథియోపియా, ఇరాన్, సౌదీ అరేబియా, యూఏఈలు కూడా సభ్య దేశాలుగా చేరాయి.




# ఒకప్పుడు వద్దని ఇప్పుడు ఆ సైనికాధికారికే పాక్ ఘన నివాళి

- కార్గిల్ మృతుడు కెప్టెన్ షేర్ ఖాన్‌కు నివాళులర్పించిన పాక్ ఆర్మీ చీఫ్
- 1999 యుద్ధ సమయంలో ఆయన మృతదేహాన్ని స్వీకరించేందుకు పాక్ నిరాకరణ
- టైగర్ హిల్ వద్ద భారత సైన్యం స్వాధీనం చేసుకున్న షేర్ ఖాన్ భౌతికకాయం
- కార్గిల్‌లో తమ సైన్యం ప్రమేయం బయటపడుతుందనే భయంతో పాక్ నాటకం
- రెడ్‌క్రాస్ ద్వారా మృతదేహాలను కోరినా, గుర్తింపు చెప్పని పాకిస్థాన్

కార్గిల్ యుద్ధంలో తమ సైనికాధికారి కెప్టెన్ కర్నల్ షేర్ ఖాన్ ధైర్యసాహసాలు చూపించాడంటూ పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ ఘనంగా నివాళులర్పించారు. షేర్ ఖాన్ 26వ వర్ధంతి సందర్భంగా ఆయన దేశభక్తిని కొనియాడారు. అయితే, 1999లో ఇదే షేర్ ఖాన్ మృతదేహాన్ని స్వీకరించేందుకు పాకిస్థాన్ మొండిగా నిరాకరించడం గమనార్హం. నాడు అతడు తమ సైనికాధికారి కాదన్న దేశం, ఇప్పుడు ఆయనను అమరవీరుడిగా కీర్తించడం వారి ద్వంద్వ నీతిని స్పష్టం చేస్తోంది. 1999 కార్గిల్ యుద్ధ సమయంలో, ద్రాస్ సెక్టార్‌లోని టైగర్ హిల్‌పై కెప్టెన్ కర్నల్ షేర్ ఖాన్ మృతదేహాన్ని భారత సైన్యం కనుగొంది. ఆయన వద్ద లభించిన పత్రాల ఆధారంగా గుర్తింపును ధృవీకరించుకుని, మానవతా దృక్పథంతో ఆ భౌతికకాయాన్ని పాకిస్థాన్‌కు అప్పగించేందుకు సిద్ధమైంది. 1999 జూలై 12న ఈ విషయాన్ని పాకిస్థాన్‌కు తెలియజేసింది. అయితే, కార్గిల్ యుద్ధంలో తమ ప్రమేయం లేదని, కేవలం ముజాహిదీన్లే పోరాడుతున్నారని ప్రపంచాన్ని నమ్మించే ప్రయత్నంలో ఉన్న పాకిస్థాన్, తమ అధికారి మృతదేహాన్ని స్వీకరించడానికి నిరాకరించింది. అలా చేస్తే, యుద్ధంలో తమ సైన్యం నేరుగా పాల్గొన్న విషయం బట్టబయలవుతుందని భయపడిరది.

తర్వాత, అంతర్జాతీయ రెడ్‌క్రాస్ కమిటీ (ఐసీఆర్‌సీ) ద్వారా పాకిస్థాన్ ప్రభుత్వం తమ ఇద్దరు అధికారుల మృతదేహాలను అప్పగించాలని భారత్‌ను కోరింది. కానీ, తమ అబద్ధం ఎక్కడ బయటపడుతుందోనన్న భయంతో ఆ అధికారుల పేర్లను గానీ, గుర్తింపు వివరాలను గానీ వెల్లడిరచలేదు. ఈ చర్య ద్వారా పాకిస్థాన్ తమ సైనికుల కుటుంబాలకు తీవ్ర అన్యాయం చేసిందని, సైనిక సంప్రదాయాలను అగౌరవపరిచిందని ఆనాడే భారత ప్రభుత్వం స్పష్టం చేసింది. ఒకప్పుడు అవమానకరంగా తిరస్కరించిన సైనికుడికి, ఇప్పుడు అమరవీరుడి హోదా ఇచ్చి నివాళులు అర్పించడం గమనార్హం.

# గాలి నుంచి మంచినీళ్లు


- గాలిలోని తేమ నుంచి మంచినీటిని తయారుచేసే టెక్నాలజీ
- రోజుకు 6 లీటర్ల నీరు.. గాలి నుంచే ఉచితంగా మంచినీరు
- అమెరికా ఎంఐటీ శాస్త్రవేత్తల సరికొత్త ఆవిష్కరణ
- ఎడారి ప్రాంతాల్లో నీటి కొరతకు చక్కటి పరిష్కారం



నీటి కోసం భూమిని తవ్వాల్సిన అవసరం లేదు. ఇకపై గాలి నుంచే స్వచ్ఛమైన తాగునీటిని సులభంగా పొందవచ్చు. అమెరికాలోని ప్రఖ్యాత మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎంఐటీ) పరిశోధకులు ఈ అద్భుతమైన ఆవిష్కరణతో ముందుకొచ్చారు. ఎలాంటి విద్యుత్ సహాయం లేకుండా కేవలం గాలిలోని తేమను గ్రహించి నీటిగా మార్చే ఒక ప్రత్యేక విండో ప్యానెల్‌ను అభివృద్ధి చేశారు. ఈ పరికరం ద్వారా ప్రతిరోజూ దాదాపు 5 నుంచి 6 లీటర్ల స్వచ్ఛమైన మంచినీటిని ఉత్పత్తి చేయవచ్చని శాస్త్రవేత్తలు తెలిపారు. కరువు కాటకాల సమయంలో నీటి కొరతను నివారించడానికి ఇదొక గొప్ప మార్గమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా ఎడారులు, నీటి వనరులు తక్కువగా ఉన్న ప్రాంతాల్లో తాగునీటి సమస్యను తీర్చడంలో ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. ఈ టెక్నాలజీ పనిచేసే విధానం చాలా సులభమైంది. ఈ ప్యానెల్‌లో తేమను పీల్చుకునే హైగ్రోస్కోపిక్ లవణాలు, గ్లిసరాల్‌తో కూడిన ఒక ప్రత్యేక హైడ్రోజెల్ పొర ఉంటుంది. ఇది రాత్రి సమయాల్లో గాలిలోని తేమను పూర్తిగా పీల్చుకుంటుంది. పగలు సూర్యరశ్మి తగలగానే, ఆ వేడికి లోపల చిక్కుకున్న తేమ ఆవిరై, చల్లబడి స్వచ్ఛమైన నీటి బిందువులుగా మారుతుంది. విద్యుత్ గానీ, ఇతర యంత్ర పరికరాలు గానీ అవసరం లేకపోవడంతో దీనికి ఖర్చు చాలా తక్కువే అవుతుందని శాస్త్రవేత్తలు వివరించారు.

# మళ్లీ కలకలం సృష్టిస్తోన్న నిఫా వైరస్

- వైరస్ వ్యాప్తి మీద మరింత నిఘా పెంచాలని ఆదేశాలు





కేరళలో నిఫా వైరస్ మళ్లీ కలకలం సృష్టిస్తోంది. ప్రమాదకర వైరస్ అక్కడి ప్రజలకు ఆందోళన కలిగిస్తోంది. నిఫా వైరస్ సోకి ఈ నెల 1వ తేదీన కోజికోడ్‌లోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో ఒక వ్యక్తి మరణించారు. పాలక్కాడ్ ప్రాంతానికి చెందిన 39 సంవత్సరాల మహిళకు కూడా ఈ వైరస్ సోకింది. వైద్య పరీక్షల సమయంలో నిఫా లక్షణాలు కనిపించడంతో ఆమె నమూనాలను పుణేలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీకి పంపించారు. అక్కడి ప్రయోగశాలలో వీటిని పరీక్షించగా నిఫా వైరస్ సోకినట్లు నిర్ధారణ అయింది. దీంతో వైరస్ వ్యాప్తి మీద మరింత నిఘా పెంచాలని రాష్ట్ర వ్యాప్తంగా వైద్యాధికారులకు ఆదేశించారు కేరళ ఆరోగ్య శాఖ మంత్రి వీణా జార్జ్. ప్రస్తుత పరిస్థితులు, వైరస్ వ్యాప్తిని దృష్టిలో పెట్టుకొని కొన్ని గైడ్‌లైన్స్‌లు విడుదల చేసింది రాష్ట్ర సర్కారు. అవేంటో ఇప్పుడు చూద్దాం..

`లక్షణాలు కనిపిస్తే..

వైరస్ సోకిన వాళ్లు తప్పనిసరిగా క్వారంటైన్ నిబంధనల్ని పాటించాలని కోరింది కేరళ ప్రభుత్వం. ఎప్పటికప్పుడు చేతుల్ని శానిటైజర్లతో శుభ్రం చేసుకోవాలని స్పష్టం చేసింది. ఒకవేళ జలుబు, దగ్గు, జ్వరం, తలనొప్పి లాంటి లక్షణాలు వచ్చినా.. శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు తలెత్తినా వెంటనే హెల్త్ వర్కర్స్‌కు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేసింది. నిఫా వైరస్ కేసులు రోజురోజుకీ పెరుగుతున్నాయని, రాష్ట్రంలో 425 మందిపై నిఘా ఉంచామని ఆమె తెలిపింది. వీరిలో 228 మంది మలప్పురం, 110 మంది పాలక్కడ్, 87 మంది కోజికోడ్ జిల్లాకు చెందిన వారు ఉన్నారని వీణా జార్జ్ వెల్లడిరచారు.

# నేరం అంగీకరించిన ముంబై ఉగ్రదాడి నిందితుడు రాణా



ముంబై 26/11 పేలుళ్ల కేసులో ప్రధాన నిందితుడు తహవ్వుర్ హుస్సేన్ రాణా అరెస్టైన విషయం తెలిసిందే. ప్రస్తుతం అతను ఎన్ఐఏ కస్టడీలో ఉన్నారు. ఈ సందర్భంగా తహవ్వుర్‌ను ఎన్ఐఏ అధికారులు విచారిస్తున్నారు. విచారణ సందర్భంగా అతడు ముంబై ఉగ్రదాడి వెనుక తన పాత్రను అంగీకరించినట్లు తెలిసింది. ఈ మేరకు సంబంధిత వర్గాలను ఊటంకిస్తూ జాతీయ మీడియా ఇండియా టుడే నివేదించింది. ఢల్లీలోని తీహార్ జైలు లో ఎన్ఐఏ కస్టడీలో ఉన్న తహవ్వుర్ విచారణలో.. తాను పాకిస్థాన్ సైన్యానికి నమ్మకమైన ఏజెంట్‌ను అని చెప్పినట్లు సదరు నివేదిక వెల్లడిరచింది. అంతేకాదు తాను, తన స్నేహితుడైన డేవిడ్ హెడ్లీకి పాక్‌కు చెందిన లష్కరే తోయిబాతో సంబంధాలు ఉన్నట్లు కూడా అంగీకరించినట్లు సదరు వర్గాలు తెలిపాయి. ఈ ఉగ్ర సంస్థ ప్రధానంగా గూఢచారి నెట్‌వర్క్‌గా పనిచేస్తుందని కూడా రాణా ఎన్ఐఏకి చెప్పినట్లు సమాచారం. ముంబై పేలుళ్ల కేసులో రాణా ప్రధాన నిందితుడు. అతడు పాకిస్థాన్ సంతతికి చెందిన కెనడా పౌరుడు. ముంబై ఉగ్రదాడి కుట్రదారు డేవిడ్ కోల్‌మాన్ హెడ్లీతో తహవూర్ రాణాకు సన్నిహిత సంబంధాలున్నాయి. ఇద్దరూ కలిసి ఉగ్రదాడికి ప్రణాళిక రచించారు. దాడి అనంతరం అమెరికాకు పారిపోయాడు. 2009లో రాణాను అక్కడి అధికారులు అరెస్ట్ చేశారు. అప్పటి నుంచి అమెరికాలోని జైలులో శిక్ష అనుభవిస్తున్న రాణాను అగ్రరాజ్యం ఇటీవలే భారత్‌కు అప్పగించింది. ప్రస్తుతం అతడు ఎన్ఐఏ కస్టడీలో ఉన్నారు. కాగా భారత్‌లో అక్రమంగా చొరబడిన 10 ఉగ్రవాదులు 2008 నవంబర్ 26న తమ నరమేథం మొదలుపెట్టారు. రెండు లగ్జరీ హోటళ్లు, రైల్వేస్టేషన్, జెవిస్ సెంటర్ ఇలా నాలుగు వేర్వేరు ప్రాంతాల్లో ఏకంగా 60 గంటలపాటు సాగిన నరమేథంలో 166 మంది ప్రాణాలు కోల్పోయారు. వారిలో పలువురు భద్రతాసిబ్బంది కూడా ఉన్నారు. భద్రతా బలగాల దాడిలో 9 మంది ఉగ్రవాదులు హతమయ్యారు.

# సైనిక శక్తిలోనూ అగ్రరాజ్యాల సరసన నిలిచేందుకు భారత్ ప్రయత్నం



ప్రపంచ ఆర్థిక వ్యవస్థల్లోనే కాదు.. సైనిక శక్తిలోనూ అగ్రరాజ్యాల సరసన నిలిచేందుకు భారత్ నిరంతరం ప్రయత్నిస్తోంది. భారత్‌తో సరిహద్దులు పంచుకుంటూ శత్రువైఖరిని ప్రదర్శిస్తున్న చైనా, పాకిస్తాన్ దేశాలు ఇప్పటికే 5వ తరం యుద్ధ విమానాలను కలిగి ఉండగా.. భారత్ 4.5 జనరేషన్ యుద్ధ విమానమైనా రఫేల్‌ను సమకూర్చుకోడానికి చాలా వ్యయ,ప్రయాసలకు గురికావాల్సి వచ్చింది. ఈ పరిస్థితుల్లో భారత్ సైతం 5వ తరం ఫైటర్ జెట్లను సమకూర్చుకోవడమే కాదు.. వాటిని భారత్‌లోనే తయారు చేసేందుకు ప్రణాళికలు రచిస్తోంది. ఈ క్రమంలో భారత వాయుసేనకు మరింత బలాన్ని చేకూర్చేలా, భారత్ రష్యా మధ్య కీలకమైన రక్షణ ఒప్పందానికి లైన్ క్లియర్ అయింది. ఇందులో భాగంగా రష్యా, భారత్‌కు ఆధునిక యుద్ధ విమానాలను అందించేందుకు ముందుకొచ్చింది. వాటిలో 57% ఫిఫ్త్ జనరేషన్ స్టెల్త్ ఫైటర్ జెట్‌ను భారత్‌లోనే తయారుచేసేందుకు టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్ చేయనుండగా, 35వీ అనే 4.5 తరం ఎయిర్ సుపీరియారిటీ అత్యాధునిక యుద్ధవిమానాలను వెంటనే పంపించేందుకు రష్యా సిద్ధంగా ఉంది. రష్యా ప్రభుత్వ రంగ సంస్థ, విమాన తయారీ దిగ్గజం ఈ ప్రతిపాదనను ఇటీవల భారత ప్రభుత్వానికి అందించాయి. ఇందులో (5వ తరం స్టెల్త్ యుద్ధవిమానం) పూర్తి టెక్నాలజీని భారత్‌కు బదిలీ చేయనున్నారు. ఈ విమానాల తయారీ (హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్) నాసిక్ ప్లాంట్‌లో జరగనుంది. ఇదే ప్లాంట్ ఇప్పటికే 220 కంటే ఎక్కువ యుద్ధవిమానాలను తయారు చేసింది. మొదట 2030 జెట్లను రష్యాలోనే తయారు చేసి భారత్‌కు అందజేసిన అనంతరం.. 34 సంవత్సరాల్లో భారత్‌లో ఉత్పత్తి ప్రారంభమవుతుంది. ఈ ప్రక్రియ ద్వారా 2030 నాటికి 6070 కొత్త స్టెల్త్ ఫైటర్లు భారత వాయుసేనలో చేరే అవకాశం ఉంది. అవసరాలకు అనుగుణంగా మల్టీ రోల్ ఫైటర్ ఎయిర్‌క్రాఫ్ట్ టెండర్‌లో భాగంగా మొత్తం 114 ఫైటర్ జెట్లను రష్యా నేరుగా సరఫరా చేయనుంది. ఇప్పటికే భారత వాయుసేన వద్ద ఉన్నతో పోల్చితే.. లో దాదాపు 7080% సాంకేతిక సామాన్యత ఉంటుంది.

# బీఎస్ఎన్ఎల్ అమర్‌నాథ్ యాత్ర సిమ్ కార్డ్ సేవలు...









అమర్‌నాథ్ యాత్రకు వెళ్లే భక్తుల కోసం భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ ఓ ప్రత్యేక ఆఫర్‌ను ప్రకటించింది. ఈ యాత్రను మరింత సులభతరం చేయడానికి, వినియోగదారులకు బీఎస్ఎన్ఎల్ ప్రత్యేకమైన యాత్ర సిమ్ కార్డుని అందుబాటులోకి తెచ్చింది. దీని స్పెషల్ ఏంటో ఇక్కడ తెలుసుకుందాం. అమర్‌నాథ్ యాత్ర కోసం ప్రయాణిస్తున్న భక్తులకు భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ కీలక ప్రకటన చేసింది. ఎందుకంటే ఆ ప్రాంతంలో బీఎస్ఎన్ఎల్ కాకుండా ఇతర టెలికాం సేవలు పనిచేయవు. ఈ నేపథ్యంలో భక్తుల సౌకర్యం కోసం ప్రభుత్వ సంస్థ యాత్ర సిమ్?ను ప్రవేశపెట్టింది. ఆ ప్రాంతంలో ఇతర్ నెట్ వర్క్ సేవలు ఉండవు కాబట్టి.. ఈ సిమ్ కార్డ్ తీసుకున్నవారు వారి కుటుంబ సభ్యులు, స్నేహితులతో ఈజీగా కనెక్ట్ అయ్యేందుకు సహాయపడుతుంది. అది కూడా తక్కువ ఖర్చుతో అందించనున్నట్లు బీఎస్ఎన్ఎల్ తెలిపింది. అమర్‌నాథ్ యాత్ర సిమ్ ఆఫర్ వివరాలు : ఈ బీఎస్ఎన్ఎల్ యాత్ర సిమ్ కేవలం 196 రూపాయల ధరతో 15 రోజుల వాలిడిటీని అందిస్తుంది. ఈ రీఛార్జ్ ప్లాన్‌లో భక్తులకు కింది సౌకర్యాలు లభిస్తాయి.

**4 కనెక్టివిటీ:** వేగవంతమైన ఇంటర్నెట్ సేవలు అపరిమిత కాల్స్: దేశవ్యాప్తంగా ఎక్కడికైనా అపరిమిత ఫోన్ కాల్స్ చేసుకోవచ్చు

అపరిమిత డేటా: 15 రోజుల పాటు డేటా వినియోగంపై ఎలాంటి పరిమితి లేదు ఈ ఆఫర్ యాత్ర సమయంలో భక్తులకు నిరంతర కమ్యూనికేషన్‌ను సులభతరం చేస్తుంది. ప్రధానంగా జమ్మూ కశ్మీర్‌లోని రిమోట్ ప్రాంతాల్లో ఈ సేవలు భక్తులకు సౌకర్యంగా ఉపయోగపడనున్నాయి. సిమ్ ఎక్కడ కొనుగోలు చేయాలి. అమర్‌నాథ్ యాత్ర మార్గంలో బీఎస్ఎన్ఎల్ యాత్ర సిమ్‌ను సులభంగా కొనుగోలు చేయవచ్చు. ఈ సిమ్ కార్డ్‌లు లఖన్‌పూర్, పహల్గామ్, బల్తాల్, చంద్రకోట్, భగవతి నగర్ ప్రాంతాల్లో అందుబాటులో ఉంటాయి. ఈ ప్రదేశాలు యాత్ర మార్గంలోని ముఖ్యమైన చెక్ పాయింట్లుగా ఉన్నాయి. ఇక్కడ యాత్రికులు తమ యాత్రను ప్రారంభించే ముందు లేదా విశ్రాంతి తీసుకునే సమయంలో సిమ్‌ను తీసుకోవచ్చు. సిమ్ కొనుగోలుకు ఏం కావాలి. యాత్ర సిమ్‌ను యాక్టివేట్ చేయడానికి యాత్రికులు కింది డాక్యుమెంట్లతో నో యువర్ కస్టమర్) ప్రక్రియను పూర్తి చేయాలి.

ఆధార్ కార్డ్ లేదా ప్రభుత్వ గుర్తింపు కార్డ్: గుర్తింపు ధృవీకరణ కోసం

అమర్‌నాథ్ యాత్ర స్లిప్: యాత్రికులుగా ధృవీకరణ కోసం కేవైసీ ప్రక్రియ పూర్తయిన వెంటనే, బీఎస్ఎన్ఎల్ 4జీ కనెక్టివిటీతో సిమ్‌ను యాక్టివేట్ చేస్తుంది. బీఎస్ఎన్ఎల్ మాత్రమే ఎందుకు : అమర్‌నాథ్ యాత్ర ప్రాంతం భద్రతా కారణాల వల్ల సున్నితమైన ప్రదేశంగా ఉంది. దీంతో ఈ మార్గంలో టెలికాం టవర్లను స్థాపించడానికి కేవలం బీఎస్ఎన్ఎల్‌కు మాత్రమే అనుమతి ఉంది. ప్రైవేట్ టెలికాం ఆపరేటర్ల కవరేజ్ లేదు. దీంతో ఈ ప్రాంతంలో ఇతర టెలికాం ఆపరేటర్ల సేవలు అందుబాటులో ఉండవు. కేవలం %దీూచీూ% మాత్రమే పనిచేస్తుంది. జమ్మూ కశ్మీర్‌లో ఇతర రాష్ట్రాల నుంచి తీసుకున్న ప్రీపెయిడ్ సిమ్‌లు కూడా పనిచేయవు. కాబట్టి ఈ యాత్రలో టెలికాం సేవలు కావాలంటే బీఎస్ఎన్ఎల్ సిమ్ తీసుకోవాల్సిందే. ఈ సిమ్ ద్వారా అత్యవసర సమయంలో సహాయం పొందవచ్చు. వారి యాత్ర అనుభవాలను కూడా సోషల్ మీడియాలో వెంటనే షేర్ చేసుకోవచ్చు.

# సింగరేణి జీఎంలతో సీఎండీ బలరాం త్రైమాసిక ప్రగతిపై సమీక్ష

- **ఉత్పత్తిలో 99 శాతం, రవాణాలో 103 శాతం**



ప్రస్తుత 202526 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికానికి (ఏప్రిల్‌జూన్)గాను బొగ్గు ఉత్పత్తిలో 99 శాతం, రవాణాలో 103 శాతం లక్ష్యాలను సింగరేణి సాధించడంపై ఆ సంస్థ సీఎండీ బలరాం హర్షం వ్యక్తం చేశారు. ఈ ఏప్రిల్ నుంచి జూన్ వరకు బొగ్గు రవాణా లక్ష్యాన్ని 160 లక్షల టన్నులుగా పెట్టుకున్నామని, 103 శాతంతో 166 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరిగిందని బలరాం తెలిపారు. అలాగే ఉత్పత్తి లక్ష్యం 160 టన్నులకుగాను 159.9 లక్షల టన్నులు సాధించినట్టు వెల్లడిరచారు. సంస్థ పరిధిలోని అన్ని ఏరియాల్లోగల డైరెక్టర్లు, జీఎంలతో సీఎండీ బలరాం శనివారం త్రైమాసిక ప్రగతిపై ఇక్కడ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాకాలం దృష్ట్యా ఓపెన్ కాస్ట్‌ల్లో ఉత్పత్తి కుంటుపడకుండా చూడాలని సూచించారు. రాబోయే త్రైమాసికాల్లోనూ లక్ష్యాలను సాధించాలన్న ఆయన.. రక్షణతోకూడిన ఉత్పత్తిపై దృష్టి పెట్టాలని అధికారులకు స్పష్టం చేశారు.

# మార్కెట్లో అక్రమాలను సహించం

**సెబీ చైర్మన్ తుహిన్ కాంత పాండే**




స్టాక్ మార్కెట్లో అక్రమాలను ఏ మాత్రం సహించబోమని సెబీ చైర్మన్ తుహిన్ కాంత పాండే స్పష్టం చేశారు. తమతో పాటు ఎక్స్చేంజీలు కూడా మార్కెట్‌పై నిఘా పెంచాయన్నారు. శనివారం బాంబే చార్టర్డ్ అకౌంటెంట్స్ సొసైటీ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా మీడియాతో మాట్లాడు తూ.. ఆయన వ్యాఖ్యలు చేశారు. డెరివేటివ్ ట్రేడిరగ్‌లో అక్రమ పద్ధతుల్లో రూ.వేల కోట్లు ఆర్జించిన అమెరికా ట్రేడిరగ్ కంపెనీ జేన్ స్ట్రీట్ గ్రూప్‌ను సెక్యూరిటీ మార్కెట్ నుంచి నిషేధిస్తూ సెబీ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సెబీ చైర్మన్ తాజా వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఇతర విదేశీ పోర్ట్‌ఫోలియో పెట్టుబడిదారులు (ఎఫ్‌పీఐ) కూడా జేన్ స్ట్రీట్ తరహాలో మార్కెట్‌ను కొల్లగొట్టే తరహా ట్రేడిరగ్ వ్యూహాలను అనుసరించారా..? అని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా.. ‘‘మార్కెట్లో ఎలాం టి అక్రమాలనూ సహించేది లేదని మాత్రం నేను చెప్పగలను’’ అని పాండే అన్నారు.




# గుజరాత్‌లో పీవీసీ ప్లాంట్

పెట్రోకెమికల్స్ రంగంలోకి అదానీ

గౌతమ్ అదానీ నేతృత్వంలోని అదానీ గ్రూప్ తన వ్యాపార సామ్రాజ్యాన్ని మరింత విస్తరిస్తోంది. కొత్తగా పెట్రో రసాయనాల (పెట్రో కెమికల్స్) రంగంలోకి ప్రవేశిస్తోంది. ఇందులో భాగంగా గుజరాత్‌లోని ముంద్రా వద్ద ఏటా 10 లక్షల టన్నుల ఉత్పత్తి సామర్థ్యం ఉన్న పోలీవినైల్ క్లోరైడ్ (పీవీసీ) ప్లాంట్ ఏర్పాటు చేస్తోంది. 202728 ఆర్థిక సంవత్సరం నాటికి ఈ ప్లాంటు నిర్మాణం పూర్తి చేసి ఉత్పత్తి ప్రారంభించాలని అదానీ గ్రూప్ భావిస్తున్నట్టు సమాచారం. దీంతో ఇప్పటికే ఈ రంగంలో ఉన్న రిలయన్స్ ఇండస్ట్రీసకు గట్టి పోటీ ఏర్పడుతుందని భావిస్తున్నారు.

భారీ డిమాండ్ : సింథటిక్ పాలిమర్ అయిన పీవీసీని అనేక రంగాల్లో విస్తృతంగా ఉపయోగిస్తారు. ప్రస్తుతం మన దేశంలో దీనికి ఏటా 40 లక్షల టన్నుల వరకు డిమాండ్ ఉంది. ఇందులో 15.9 లక్షల టన్నులు మాత్రమే దేశీయంగా ఉత్పిత్తి అవుతోంది. అందులో రిలయన్స్ ఇండస్ట్రీస్ వాటా 7.5 లక్షల టన్నులు. దేశంలో పీవీసీ డిమాండ్ ఏటా 810 శాతం చొప్పున పెరుగుతోంది. ఈ అవకాశాల్ని అందిపుచ్చుకునేందుకే అదానీ గ్రూప్ పీవీసీ ఉత్పత్తిలోకి ప్రవేశిస్తోందని భావిస్తున్నారు.

మధ్యలో ఆటంకం : నిజానికి ఐదేళ్ల క్రితమే అదానీ గ్రూప్ ఈ ప్రాజెక్టు తలపెట్టింది. అయితే హిండెన్‌బర్గ్ రీసెర్చ్ ఆరోపణలతో 2023 మార్చిలో ఈ ప్రాజెక్టును పక్కన పెట్టింది. పరిస్థితులు కుదుటపడడంతో మళ్లీ ఈ ప్రాజెక్టును పట్టాలెక్కించింది. డిమాండ్‌ను బట్టి ఈ ప్లాంటు వార్షిక ఉత్పత్తి సామర్థ్యాన్ని 20 లక్షల టన్నులకు విస్తరించాలని అదానీ గ్రూప్ యోచిస్తున్నట్టు తెలుస్తోంది.

# ఆర్బీఐ గోల్డ్ లోన్ నూతన మార్గదర్శకాలు విడుదల




అత్యవసర సమయాల్లో అందరికీ గుర్తొచ్చేవి గోల్డ్ లోన్సే. వైద్యం, విద్య, వ్యాపారం, వ్యవసాయం ఇలా చెప్పుకుంటూపోతే మన ప్రతీ నగదు అవసరాలు వేగంగా తీరే మార్గం ఒక్క బంగారం తనఖా రుణాల ద్వారానే ఉంటుందంటే ఎంతమాత్రం అతిశయోక్తి కాదు. పైగా పసిడి తాకట్టుపై ఇచ్చే ఈ రుణాలు సెక్యూర్డ్ లోన్స్. కాబట్టి రుణదాత (బ్యాంకులు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలు)లూ వీటికి అమితాసక్తినే కనబరుస్తూంటారు. అయితే ఈ బిజినెస్‌లో అవకతవకలకు వీలుందన్నదానిపై దృష్టిపెట్టిన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ).. ఇటీవల నూతన మార్గదర్శకాలను విడుదల చేసింది. వచ్చే ఏడాది ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వచ్చే ఈ నిబంధనల్ని గోల్డ్ లోన్ తీసుకోవాలనుకునే ప్రతీ ఒక్కరూ తెలుసుకోవాల్సిన అవసరం ఉన్నది.

బుల్లెట్ రీపేమెంట్ పథకాల్లో చెల్లింపుల కోసం ఉండే గరిష్ఠ కాలపరిమితి 12 నెలలకు పరిమితం. 36 నెలలదాకే ఈఎంఐ ఆధారిత రుణాల కాలపరిమితి. మునుపు గోల్డ్ లోన్స్ ఏటా రెన్యువల్ చేసుకునే వీలుండేది. ఇప్పుడది లేదు. బ్యాంకుల ద్వారా తీసుకునే రుణం రూ.2.5 లక్షలలోపే ఉంటే.. తనఖా పెట్టిన బంగారం మార్కెట్ విలువలో 85 శాతం రుణంగా వస్తుంది. బ్యాంకిగేతర ఆర్థిక సంస్థలు, స్మాల్ బ్యాంకుల్లో ఇది 88 శాతంగా ఉన్నది. అల్పాదాయ, గ్రామీణ రుణగ్రహీతలకు ఊరటనిచ్చేలా రూ.2.5 లక్షలలోపు రుణాలకు ఆదాయ మదింపు, క్రెడిట్ స్కోర్ తనిఖీలు లేవు. బంగారు నగలైతే కిలోదాకా, బంగారు నాణేలైతే 50 గ్రాములదాకా, వెండి ఆభరణాలైతే 10 కిలోలదాకా, వెండి నాణేలైతే 500 గ్రాములదాకా తాకట్టు పెట్టి రుణాలు తీసుకోవచ్చు. రుణం తీర్చేసిన రోజే తనఖా పెట్టిన బంగారం, వెండిని రుణగ్రహీతలకు రుణదాతలు ఇచ్చేయాలి. ఇక 7 పనిదినాలు దాటినా ఏ కారణంచేతనైనా ఇవ్వకపోతే రోజుకు రూ.5,000 నష్టపరిహారాన్ని రుణగ్రహీతలకు చెల్లించాలి. తాకట్టు పెట్టిన బంగారం, వెండి పోయినా, డ్యామేజీ అయినా రుణగ్రహీతలకు పూర్తిస్థాయిలో రుణదాతలే ఇవ్వాల్సి ఉంటుంది. రుణం తీర్చకపోతే తనఖా పెట్టిన వాటిని వేలం వేసే ముందు తప్పకుండా రుణగ్రహీతలకు రుణదాతలు నోటీసు ద్వారా తెలియజేయాలి. వేలంలో కనీస ధరను బంగారం, వెండి మార్కెట్ విలువలో 90 శాతంగా నిర్ణయించాలి. వేలం వేయగా మిగిలిన బంగారం, వెండిని రుణగ్రహీతలకు రుణదాతలు వారం రోజుల్లో తిరిగి అప్పగించాలి.

# స్వల్ప నష్టాల్లో దేశీయ సూచీలు...




**దేశీయ సూచీలు ఈ వారాన్ని స్వల్ప నష్టాలతో ప్రారంభించాయి. ఆసియా మార్కెట్లు కూడా నష్టాల్లోనే కదలాడుతున్నాయి. ప్రస్తుతం సెన్సెక్స్, నిఫ్టీ స్వల్ప నష్టాల్లో ఊగిసలాడుతున్నాయి. బ్రిక్స్ అమెరికా విధానాలను వ్యతిరేకించే దేశాలన్నింటిపైనా పది శాతం సుంకం విధిస్తామని డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించడంతో రూపాయి విలువ కాస్త క్షీణించింది. ఆ ప్రభావంతో దేశీయ సూచీలు ఈ వారాన్ని స్వల్ప నష్టాలతో ప్రారంభించాయి. ఆసియా మార్కెట్లు కూడా నష్టాల్లోనే కదలాడుతున్నాయి. ప్రస్తుతం సెన్సెక్స్, నిఫ్టీ స్వల్ప నష్టాల్లో ఊగిసలాడుతున్నాయి. గత శుక్రవారం ముగింపు (83, 432)తో పోల్చుకుంటే సోమవారం ఉదయం ఫ్లాట్‌గా మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత లాభనష్టాలతో దోబూచులాడుతోంది. ఒక దశలో 200 పాయింట్లకు పైగా కోల్పోయి 83, 262 వద్ద కనిష్ఠాన్ని తాకింది. అయితే ప్రస్తుతం కాస్త కోలుకుంది. ప్రస్తుతం ఉదయం 10:30 గంటల సమయంలో సెన్సెక్స్ 84 పాయింట్ల నష్టంతో 83, 348 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే సాగుతోంది. ప్రస్తుతానికి 25 పాయింట్ల నష్టంతో 25, 435 వద్ద కొనసాగుతోంది. సెన్సెక్స్‌లో గోద్రేజ్ కన్స్యూమర్, డాబర్ ఇండియా, ఐఐఎఫ్ఎల్, పెట్రోనాట్ ఎల్ఎన్‌జీ, ట్రెంట్ షేర్లు లాభాల్లో ఉన్నాయి. ఇండస్ టవర్స్, జుబిలెంట్ ఫుడ్స్, భారత్ ఎలక్ట్రానిక్స్, భారత్ డైనమిక్స్, ఎటర్నల్ షేర్లు నష్టాల బాటలో కొనసాగుతున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 3 పాయింట్ల స్వల్ప లాభంలో ఉంది. బ్యాంక్ నిఫ్టీ 123 పాయింట్ల నష్టంతో కొనసాగుతోంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 85.70గా ఉంది.**

# యూట్యూబ్ వీడియోల ఆదాయంపై కొత్త రూల్స్




యూట్యూబ్ క్రియేటర్లకు కీలక అలర్ట్ వచ్చేసింది. పునరావృతమయ్యే కంటెంట్‌ను నియంత్రించేందుకు సంస్థ సరికొత్త నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో యూట్యూబ్ పార్టనర్ ప్రోగ్రామ్ లో భాగంగా జులై 15, 2025 నుంచి కొత్త విధానాన్ని అమలు చేయనున్నట్లు తెలిపింది. దీని ప్రకారం యూట్యూబ్.. సృజనాత్మక, ఒరిజినల్ కంటెంట్‌ను మాత్రమే ప్రోత్సహించాలని లక్ష్యంగా పెట్టుకుంది. దీంతో పునరావృత కంటెంట్ లేదా వీడియోలకు ఆదాయం ఉండదని కంపెనీ స్పష్టం చేసింది.

ఈ మార్పు ఎందుకు..? : దీంతోపాటు రీయూజ్డ్ కంటెంట్‌ను తొలగించడంపైనా ఫోకస్ చేసింది. యూట్యూబ్ అధికారిక సపోర్ట్ పేజీలో తెలిపిన వివరాల ప్రకారం ఒరిజినల్ కంటెంట్‌ను ప్రోత్సహించిన ఛానెల్స్ మాత్రమే మానిటైజ్ అవుతాయని తెలిపింది. ఈ మార్గదర్శకాలు కంటెంట్ క్రియేటర్లు తమ వీడియోల్లో నాణ్యత, సృజనాత్మకతను కాపాడుకోవాలని సూచిస్తున్నాయి. నిజమైన కంటెంట్ క్రియేటర్లను రక్షించడం, ప్లాట్‌ఫామ్ దుర్వినియోగాన్ని తగ్గించడమే లక్ష్యంగా యూట్యూబ్ నిర్ణయం తీసుకుంది.

టైటిల్స్ నిషేధం క్లిక్‌బైట్: వీక్షకులను ఆకర్షించడానికి తప్పుదారి పట్టించే థంబ్‌నెయిల్స్ లేదా టైటిల్స్ నిషేధం

తక్కువ నాణ్యత: వీక్షకులకు ఎటువంటి సమాచారం, క్యాలిటీ అందించని వీడియోలు కూడా రద్దు

రీయూజ్ వీడియోలు: ఇతరుల కంటెంట్‌ను కాపీ చేయడం లేదా స్వల్ప మార్పులతో తిరిగి అప్‌లోడ్ చేసినా నో యూజ్

అతిగా ఎడిట్ చేసినా.. : యూట్యూబ్ ప్రకారం ఇకపై కంటెంట్ అనేది విద్యా పరమైన లేదా వినోదాత్మక విలువను అందించాలి. కేవలం వీక్షణల కోసం సృష్టించబడిన వీడియోలు ఇకపై ఆమోదయోగ్యం కాదు. ఉదాహరణకు రియాక్షన్ మాషప్‌లు, ఏఐ జనరేటెడ్ స్లైడ్‌షోలు లేదా ఇతరుల కంటెంట్‌ను అతిగా ఎడిట్ చేసిన వెర్షన్ వంటి వీడియోలు ఇకపై మానిటైజేషన్‌కు అర్హత పొందవు. జులై 15 నుంచి అలాంటి కంటెంట్ మానిటైజ్ అవ్వదు. ఒరిజినల్ కంటెంట్‌ను సృష్టించే కంటెంట్ క్రియేటర్లు మాత్రమే మానిటైజేషన్‌కు అర్హులవుతారు. మానిటైజేషన్‌కు అర్హత పొందే వీడియోలు ఈ క్రింది లక్షణాలను పాటించాలి. విద్యా పరమైన వీడియోలు: వీక్షకులకు జ్ఞానం, అవగాహనను అందించే వీడియోలు. వినోదాత్మక వీడియోలు: సృజనాత్మకంగా, ఆకర్షణీయంగా ఉండే వీడియోలు

ఆథెంటిక్ వాయిస్, విజువల్స్: ఒరిజినల్ కంటెంట్ ఉండాలి


# ఈడీ జప్తు చేసిన ఆస్తుల విడుదల కుదరదు : ఎన్‌సీఎల్ఏటీ



జాతీయ కంపెనీల చట్టం అప్పిలేట్ ట్రైబ్యునల్ (ఎన్‌సీఎల్ఏటీ) బ్యాంకులు, ఆర్థిక సంస్థల సొమ్ముతో మజా చేసే ఘరానా వ్యాపారులు, పారిశ్రామికవేత్తలకు చెంప పెట్టులాంటి తీర్పు ఇచ్చింది. దివాలా చట్టాన్ని (ఐబీసీ) అడ్డుపెట్టుకుని అక్రమ నగదు లావాదేవీల చట్టం (పీఎంఎల్ఏ) నుంచి తప్పించుకోవడం కుదరదని స్పష్టం చేసింది. పీఎంఎల్ఏ చట్టం కింద ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) స్వాధీనం చేసుకున్న ఆస్తులను విడుదల చేయడం కుదరదని తేల్చి చెప్పింది. అక్రమంగా సంపాదించిన ఆస్తులు ఐబీపీ పరిష్కార ప్రక్రియలోకే రావని ప్రకటించింది. ఇదీ కేసు: తీవ్ర అప్పుల ఊబిలో కూరుకుపోయిన దునార్ ఫుడ్స్ కంపెనీ నుంచి తమకు రావలసిన రూ.758.73 కోట్లు రాబట్టుకునేందుకు ఎస్‌బీఐ నాయకత్వంలోని బ్యాంకుల కన్సార్షియం ఎన్‌సీఎల్‌టీ, ముంబై బెంచ్‌ను ఆశ్రయించింది. ఈ లోపు పీఎల్ఏ చట్టం కింద దునార్ ఫుడ్స్ ఆస్తులను ఈడీ జప్తు చేసింది. దాంతో ఈ ఆస్తులను విడిపించాలని ఎన్‌సీఎల్‌టీ, ముంబై బెంచ్‌ను ఆ కంపెనీ కోరింది. కేసును విచారించిన ఎన్‌సీఎల్‌టీ ముంబై బెంచ్ ఈడీ చర్యను సమర్థిస్తూ దునార్ ఫుడ్స్ విజ్ఞప్తిని తోసిపుచ్చింది. దీంతో దునార్ ఫుడ్స్ కంపెనీ దీనిపై ఎన్‌సీఎల్ఏటీకి అప్పీల్ చేసింది. కంపెనీకి ఎన్‌సీఎల్ఏటీలోనూ చుక్కెదురైంది. ఈ తీర్పు ఐబీసీని అడ్డుపెట్టుకుని బ్యాంకుల అప్పులతో మజా చేసే మాయగాళ్లకు చెంప పెట్టని భావిస్తున్నారు.

తెలంగాణ TELANGANA MUCHATLU
ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# ఈ ఆహార పదార్థాలతో హీట్ స్ట్రోక్ నుంచి తప్పించుకోవచ్చు..




ఢిల్లీతో సహా భారతదేశంలోని చాలా ప్రాంతాల్లో ఉష్ణోగ్రత 4647 డిగ్రీలకు చేరుకుంది. ఇలాంటి సమయంలో శరీరం చల్లగా హైడ్రేటెడ్ గా ఉండాలంటే ఆహారం పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. %జణజ% ప్రకారం ఒకరు హీట్ స్ట్రోక్‌కు గురైనప్పుడు, శరీర ఉష్ణోగ్రత వేగంగా పెరుగుతుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం ఎలక్ట్రోలైట్స్, యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండే ఆహారాన్ని తినడం శరీర ఉష్ణోగ్రతను నియంత్రించడంలో సహాయపడుతుంది. వేసవిలో కొన్ని ఆహారపదార్థాలు తినడం ద్వారా శరీర ఉష్ణోగ్రతను అదుపులో ఉంచుకోవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. పెరుగు, పుచ్చకాయ వంటి అనేక ఆహార పదార్థాలు మంచి హైడ్రేషన్ స్థాయిని కలిగి ఉంటాయి. అంతే కాదు వీటిలో పోషకాలు కూడా పుష్కలంగా ఉంటాయి. పుచ్చకాయ..పిల్లల నుండి పెద్దల వరకు అందరికీ ఇష్టమైన పుచ్చకాయలో 90% కంటే ఎక్కువ నీరు ఉంటుంది. శరీరంలో నీటి స్థాయిని పెంచేందుకు దీన్ని తినవచ్చు. పుచ్చకాయలో పొటాషియం, మెగ్నీషియం వంటి పోషకాలు ఉన్నాయి. సహజంగా తీపి పుచ్చకాయ వేసవిలో మనల్ని ఎనర్జిటిక్‌గా ఉంచుతుంది. పుచ్చకాయను కోసి తినడమే కాకుండా, మీరు దాని నుండి రిఫ్రెష్ డ్రిరక్ కూడా తయారు చేసుకోవచ్చు. అలాగే నిమ్మ, పుదీనా వంటి కూలింగ్ ఏజెంట్లను డ్రిరక్ లో చేర్చి ఆరోగ్యంగా ఉండండి.

దోసకాయ.. సాధారణంగా సలాడ్‌లో తినే దోసకాయలో 95 శాతం నీరు ఉంటుంది. హైడ్రేటింగ్ లక్షణాలతో పాటు, ఇందులో యాంటీ ఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు కూడా ఉన్నాయి. అందువల్ల, దీన్ని తినడం ద్వారా మీరు అనేక ఆరోగ్య సమస్యల ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చు. నిపుణుల అభిప్రాయం ప్రకారం ఇందులో విటమిన్ సి ఉంటుంది. ఇది మన రోగనిరోధక శక్తిని కూడా పెంచుతుంది. దోసకాయ సలాడ్ కాకుండా, మీరు దాని రైటా, శాండ్‌విచ్, డిటాక్స్ వాటర్ కూడా తాగవచ్చు. కొబ్బరి నీరు.. ఎలక్ట్రోలైట్స్ ఉత్తమ మూలం, కొబ్బరి నీరు పొటాషియం, సోడియం, మెగ్నీషియం వంటి ఖనిజాలు, పోషకాల లోపాన్ని తీరుస్తుంది. ఇది తక్కువ కేలరీలను కలిగి ఉంటుంది. ఈ వేసవిలో తాగడం వల్ల మీరు డీహైడ్రేషన్‌ను నివారించడమే కాకుండా మీ చర్మం మెరుస్తుంది. కొబ్బరినీళ్లు తాగడమే కాకుండా అందులో విత్తనాలను నానబెట్టి స్మూతీని తినవచ్చు.

పుల్లని పండ్లు.. వేసవిలో రోగ నిరోధక శక్తిని పటిష్టంగా ఉంచుకోవాలంటే విటమిన్ సి సరైన మోతాదులో తీసుకోవాలి. కివి, నిమ్మ వంటి సిట్రస్ పండ్లు వంటివి. ఇవి శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడమే కాకుండా యాంటీఆక్సిడెంట్‌లను కలిగి ఉన్నందున వ్యాధుల వచ్చే ప్రమాదాన్ని కూడా తగ్గిస్తాయి. కివీని నేరుగా తినడమే కాకుండా, దాని రసం కూడా తాగవచ్చు. అంతే కాదు లెమన్ వాటర్ వేసవిలో బెస్ట్ డ్రిరక్. పెరుగు.. ప్రోటీన్, ప్రోబయోటిక్స్, కాల్షియం, పొటాషియం వంటి ముఖ్యమైన పోషకాలకు మూలం పెరుగు. మన జీర్ణవ్యవస్థను బలంగా ఉంచడానికి ఇది పనిచేస్తుంది. వేసవిలో మీ జీర్ణక్రియ సరిగ్గా ఉంటే, మీకు వ్యాధుల ప్రమాదం తక్కువగా ఉంటుంది. లంచ్‌లో తప్పనిసరిగా ఒక గిన్నె పెరుగు తినాలని డైటీషియన్లు చెబుతున్నారు.

పుదీనా.. పొట్టకు చల్లదనాన్ని ఇచ్చే పుదీనాలో అనేక పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. దీని స్వభావం చల్లగా ఉంటుంది కాబట్టి దీన్ని కడుపునకు వరం అని భావిస్తారు. పొట్టలోని వేడిని శాంతపరిచే పుదీనా మన జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. మీరు పుదీనా పానీయం, దాని సలాడ్, పిప్పరమింట్ టీ, ఇతర వస్తువులను కూడా తయారు చేసి తినవచ్చు.పచ్చని ఆకుకూరలు.. కూరగాయలు మన ఆరోగ్యానికి దివ్యౌషధంలా పనిచేస్తాయి. వీటిలో విటమిన్ ఎ, సి, ఐరన్, కాల్షియం వంటి పోషకాలు, విటమిన్లు పుష్కలంగా ఉన్నాయి. ఇది తక్కువ కేలరీల ఆహారం, శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచడంలో ఇది సహాయపడుతుంది. బచ్చలికూర, ఇతర ఆకుకూరలు తినడం ద్వారా వేసవి కాలంలో ఆరోగ్యంగా ఉండవచ్చు.



## శరీరంలో హార్మోన్ల అసమతుల్యత సంభవిస్తుందా..

శరీరం అన్ని విధులలో హార్మోన్లు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. జీవితం, జీవనశైలిని మెరుగుపరచడంలో హార్మోన్లు చాలా సహాయపడతాయి. కానీ బిజీగా, తీవ్రమైన జీవితంలో, మానసిక లేదా భావోద్వేగ సమస్యల కారణంగా, హార్మోన్ల అసమతుల్యత ఏర్పడుతుంది.అంతే కాకుండా పరిస్థితులు, పర్యావరణం కూడా హార్మోన్లను ప్రభావితం చేస్తుంది. ఇది మానసిక మార్పుల వంటి సమస్యలకు దారితీస్తుంది. ఆధునిక శాస్త్రం శరీరంలో వివిధ విధులను నిర్వర్తించే 50 కంటే ఎక్కువ రకాల హార్మోన్లను గుర్తించింది. ఈ హార్మోన్ల స్థాయి ఎక్కువగా పెరిగినప్పుడు లేదా తగ్గినప్పుడు, హార్మోన్ల అసమతుల్యత లక్షణాలు కనిపించడం ప్రారంభిస్తాయి. ఫిట్‌నెస్ గురు, సంపూర్ణ నిపుణుడు మిక్కీ మెహతా హార్మోన్ల అసమతుల్యత దశలు, దాని లక్షణాలు, తెలెత్తే సమస్యను తగ్గించే మార్గాలను తెలియజేస్తున్నారు. కౌమారదశ, గర్భధారణ, పెరిమెనోపాజ్ లేదా మెనోపాజ్ సమయంలో హార్మోన్ల అసమతుల్యత సర్వసాధారణం. కాలక్రమేణా ఈ అసమతుల్యత అనేక ఆరోగ్య సమస్యలకు దారి తీస్తుంది. హార్మోన్ల అసమతుల్యత లక్షణాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం. యుక్తవయస్సులో సాధారణంగా శరీరంలో హార్మోన్ల అసమతుల్యత కారణంగా ముఖం పై మొటిమలు ఏర్పడతాయి. ఈ సమస్యకు ఇది మొదటి సంకేతం. అలాగే చిరాకు, మూడ్ బ్యాడ్, ఏకాగ్రత లేకపోవడం, అలసట వంటి లక్షణాలు కనిపిస్తాయి. హార్మోన్ల అసమతుల్యతను నిర్లక్ష్యం చేయడం వల్ల మహిళల్లో పాలిసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్ డిజార్డర్, ఇతర వ్యాధులకు దారితీయవచ్చు. పెరిమెనోపాజ్ లేదా మెనోపాజ్ సమయంలో మహిళలు వేగంగా బరువు తగ్గడం లేదా పెరగడం వంటి సమస్యను ఎదుర్కొంటారు. దీనితో పాటు నెమ్మదిగా గుండె కొట్టుకోవడం, అలసట, అధిక చెమట, చేతులు జలదరింపు, థైరాయిడ్ గ్రంధి పనిచేయకపోవడం, కొలెస్ట్రాల్ పెరుగుదల వంటి లక్షణాలు కూడా కనిపిస్తాయి. ఈ లక్షణాలతో పాటు, ఆందోళన, నిరాశ కూడా సంభవిస్తాయి. శరీరంలో హార్మోన్ల అసమతుల్యత కారణంగా ప్రతి వ్యక్తి వివిధ సమస్యలను ఎదుర్కోవలసి ఉంటుంది. ఈ అసమతుల్యత జీవక్రియ కార్యకలాపాలను ప్రభావితం చేస్తుంది. హైపోథైరాయిడిజమ్‌కు కారణమవుతుంది. అంతే కాకుండా మధుమేహం కూడా రావచ్చు. శరీరంలోని జీవక్రియ రేటు మందగించడం, కొవ్వు సులభంగా శక్తిగా మారకపోవడం వల్ల శరీరంలో హార్మోన్ల అసమతుల్యత కారణంగా ఊబకాయం ఏర్పడుతుంది. దీని వల్ల కొవ్వు పేరుకుపోయి బరువు పెరుగుతుంది. ఇది ఊబకాయం సమస్యను సృష్టిస్తుంది.

## పాదాల్లో వాపు కనిపిస్తుందా...



పాదాల వాపు అనేది ఒక సాధారణ సమస్య. కానీ అది అప్పుడప్పుడు సంభవిస్తే మాత్రమే. కానీ ఇది ప్రతిరోజూ లేదా తరచుగా జరగడం అనేక రకాల సమస్యల లక్షణం కావచ్చు. సాధారణ సందర్భాల్లో రక్త ప్రసరణ సరిగ్గా జరగకపోవడం వల్ల కాళ్ళలో వాపు మొదలవుతుంది. అంతేకాకుండా ఇది తరచుగా శారీరక లేదా మానసిక సమస్యలకు సంకేతం అంటున్నారు నిపుణులు. అలాగే ఈ కాళ్ళలో వాపు మూత్రపిండాల వ్యాధి కారణంగా కూడా ఉంటుందంటున్నారు. కొంతమందిలో ఇది గుండె జబ్బులకు కూడా సంబంధించినది. అందువల్ల మీ పాదాలలో వాపు సమస్య ఉంటే, దానిని నిర్లక్ష్యం చేయకుండా వైద్యుడిని వెంటనే సంప్రదించాలంటున్నారు నిపుణులు.

ఆర్థరైటిస్.. పెరుగుతున్న వయస్సుతో ప్రజలు ఆర్థరైటిస్ సమస్యను అభివృద్ధి చేస్తారు. దీని కారణంగా పాదాలలో నొప్పి, వాపు వంటి లక్షణాలు కూడా కనిపిస్తాయి. అనారోగ్య సిరలు.. అనారోగ్య సిరలు విస్తరించిన సిరలు. ఇది శరీరంలోని ఏదైనా నరాల పై ప్రభావం చూపుతుంది. కానీ ఇది పాదాలు లేదా కాలి వేళ్లను ఎక్కువగా ప్రభావితం చేస్తుంది. ఈ సిరలు కాళ్ళలో వాపు, నొప్పిని కలిగిస్తాయి. గుండె సమస్యలు.. నెమ్మదిగా గుండె కొట్టుకోవడం, పనితీరు తగ్గడం వంటి గుండె సమస్యలు గుండె జబ్బులు, కాళ్ళలో వాపునకు దారితీస్తాయి. మూత్రపిండాల వ్యాధి.. కిడ్నీ వ్యాధికి అతి ముఖ్యమైన సంకేతం కాళ్లలో వాపు. సోడియం తగిన మోతాదులో కిడ్నీలకు చేరినప్పుడు కిడ్నీలు సరిగా పనిచేయక కాళ్లు వాచిపోతాయి. కాలేయ వ్యాధి.. కాలేయ వ్యాధి, సిర్రోసిస్ వంటివి శరీరంలో ద్రవం పేరుకుపోవడానికి కారణమవుతాయి. దీని వలన కాళ్ళలో వాపు వస్తుంది.



## దయాబెటిక్ పేషెంట్లలో షుగర్ లెవెల్ ఎందుకు పెరుగుతుంది ?

వేసవి కాలం మధుమేహ రోగులకు హాని కలిగిస్తుంది. పెరుగుతున్న ఉష్ణోగ్రతతో షుగర్ స్థాయిలు పెరిగే ప్రమాదం కూడా ఉంది. చక్కెర స్థాయి పెరగడం వల్ల కిడ్నీ, కాలేయం, గుండెకు సంబంధించిన అనేక సమస్యలు వస్తాయి. ఇలాంటి పరిస్థితుల్లో వేసవిలో మధుమేహ వ్యాధిగ్రస్తులు చాలా జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే సాధారణ వ్యక్తుల కంటే డయాబెటిక్ పేషెంట్లు వేడికి ఎక్కువగా గురవుతారు. అలాంటి పరిస్థితిలో మధుమేహ వ్యాధిగ్రస్తులు తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యం. దీని గురించి నిపుణుల ఏం చెబుతున్నారో ఇప్పడు తెలుసుకుందాం. వైద్యుల ప్రకారం శరీరంలో నీరు లేకపోవడం వల్ల వేసవిలో షుగర్ స్థాయి పెరగడం ప్రారంభమవుతుంది. అధిక ఉష్ణోగ్రత కారణంగా శరీరం ఎక్కువగా చెమట పడుతుంది. ఇది నీటి నష్టానికి దారి తీస్తుంది. అంతే కాదు సరైన ఆహారపు అలవాట్లు, వ్యాయామం లేకపోవడం వల్ల కూడా చక్కెర స్థాయి ప్రభావితమవుతుంది. అటువంటి పరిస్థితిలో ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించాల్సిన అవసరం ఉంది. ఇందుకోసం కొన్ని ముఖ్యమైన అలవాట్లను పాటించాలి. వేసవిలో మధుమేహ వ్యాధిగ్రస్తులు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలుసుకుందాం. వేసవిలో డైట్..పుష్కలంగా నీరు తాగాలి - మధుమేహ వ్యాధిగ్రస్తులు వేసవిలో తమను తాము హైడ్రేట్‌గా ఉంచుకోవడం చాలా ముఖ్యం. దీంతో షుగర్ లెవెల్ అదుపులో ఉంటుంది. అందువల్ల నీరు ఎక్కువగా తాగాలి.పెరుగు - పెరుగు, పెరుగుతో చేసిన వస్తువులను తినండి. ఇది డయాబెటిక్ రోగులకు మేలు చేస్తుంది. అయితే పెరుగులో పంచదార వేయకూడదని గుర్తుంచుకోండి. సీజనల్ ఫ్రూట్స్ - డయాబెటిక్ పేషెంట్లు తమ ఆహారంలో పుచ్చకాయ, బొప్పాయి, మామిడి వంటి సీజనల్ పండ్లను తప్పనిసరిగా చేర్చుకోవాలి. వీటిలో పోషకాలు పుష్కలంగా ఉండటం వల్ల శరీరంలో నీటి కొరత ఏర్పడదు. అయితే వాటిని ఎక్కువ మోతాదులో తీసుకోకూడదు.



## వేసవిలో ఏ సమయంలో ఆహారం తినాలి ?

మనం ఆరోగ్యంగా ఉండాలంటే సరైన సమయంలో ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యం. మనం ఏ సమయంలో ఎలాంటి ఆహారం తీసుకున్నా దాని ప్రభావం మన ఆరోగ్యం పై ఎక్కువగా కనిపిస్తుంది. ముఖ్యంగా సమ్మర్ సీజన్‌లో ఆహారం విషయంలో ఎక్కువ జాగ్రత్తలు తీసుకోవాలి. ఈ సీజన్‌లో డీహైడ్రేషన్, జీర్ణక్రియకు సంబంధించిన సమస్యలు ఉండవచ్చు. అందుకే ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యం. వేసవిలో ప్రజలు తమ భోజన సమయాల విషయంలో చాలా అజాగ్రత్తగా ఉంటారని వైద్యనిపుణులు చెబుతున్నారు. చాలా మంది ఏ సమయంలోనైనా ఆకలిగా అనిపించినప్పుడు ఆహారం తీసుకుంటారు. అలాంటప్పుడు ఉష్ణోగ్రత పెరిగేకొద్దీ, వారు అనేక రకాల జీర్ణ సమస్యలను ఎదుర్కోవడం ప్రారంభిస్తారు.

ఏ సమయంలో తినాలి.. వేసవిలో మీరు అల్పాహారం, భోజనం, రాత్రి భోజనాల సమయాన్ని నిర్ణయించుకోవాలని వైద్యనిపుణులు చెబుతున్నారు. అన్నింటిలో మొదటిది, మీరు ఉదయం నిద్రలేచిన 2 గంటలలోపు అల్పాహారం తీసుకోవాలి. దీని అర్థం మీరు 1011 గంటల వరకు అల్పాహారం తీసుకోవాలని కూడా కాదు. మీరు మీ అల్పాహారాన్ని 8 గంటలకు ముగించడానికి ప్రయత్నించాలి. తేడా ఏమిటి.. నిపుణుల అభిప్రాయం ప్రకారం అల్పాహారం, భోజనం తర్వాత 5 గంటల విరామం అవసరం. కాబట్టి మీరు మధ్యాహ్నం 1 గంటలోపు భోజనం చేయాలి. మధ్యాహ్న భోజనం ఆలస్యం చేయడం వల్ల శరీరంలో గ్లూకోజ్ లోపం ఏర్పడుతుంది. ఇది అలసట, బలహీనతను కలిగిస్తుంది. కాబట్టి సరైన సమయానికి భోజనం చేయడం చాలా ముఖ్యం. రాత్రి భోజనం, నిద్ర సమయం మధ్య 3 గంటల గ్యాప్ ఉండాలి. కాబట్టి మీరు మీ రాత్రి భోజనం 8 గంటలకు చేయాలి. రాత్రి భోజనం చేశాక అర్ధరాత్రి వరకు మెలకువగా ఉండకూడదు. నిపుణుల అభిప్రాయం ప్రకారం వేసవి కాలంలో వీలైనంత ఎక్కువగా హైడ్రేటెడ్‌గా ఉండండి. దీని వల్ల వేసవిలో శరీరంలో నీటి కొరత ఉండదు. దీనివల్ల వాంతులు, వికారం సమస్య ఉండదు. అలాగే హైడ్రేటింగ్ పండ్లను మీ ఆహారంలో చేర్చుకోవాలని నిపుణులు అంటున్నారు.

## స్మార్ట్ ఫోన్ పక్కన లేకపోతే నిద్ర పట్టడం లేదా?

ప్రస్తుతం ఫోన్ అనేది ప్రతి ఒక్కరి జీవితంలో భాగమైపోయింది. బంధాలు, బంధుత్వాలు వదులుకోవడానికైనా సిద్ధపడుతున్నారు కానీ, స్మార్ట్ ఫోన్ వాడటం మాత్రం ఆపేయడం లేదు. అంతలా ఫోన్‌కు అడెక్ట్ అయిపోయారు. ఉదయం లేచిదంటే, నైట్ పడుకునే వరకు చేతిలో ఫోన్. వీరు వారు అనే తేడా లేకుండా.. చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరూ ఇదే దారిలో వెళ్తున్నారు. స్మార్ట్ ఫోన్‌ను అతిగా యూస్ చేయకూడదు, ఆరోగ్యానికి అది మంచిది కాదు అని ఎంత మంది ఎన్ని చెప్పినా వాటిని ఎవరూ పట్టించుకోవడం లేదు. ముఖ్యంగా రాత్రి పడుకునే సమయంలో కూడా దానిని తలకు దగ్గరగా లేదా, పక్కనే పెట్టుకొని పడుకుంటున్నారు. అయితే ఇది ఆరోగ్యానికి చాలా హానికరం అంటున్నారు నిపుణులు. స్మార్ట్ ఫోన్ పక్కలోనే పెట్టుకొని పడుకోవడం వలన అనేక అనారోగ్య సమస్యలు చుట్టుముట్టే అవకాశం ఉన్నదంటున్నారు. కాగా, ఆ సమస్యలు ఏంటో ఇప్పుడు చూద్దాం. స్మార్ట్ ఫఓన్ నుంచి



వచ్చే నీలి కాంతి అనేది మెలటోనిన్ అనే హార్మోన ఉత్పత్తిని తగ్గిస్తుంది. దీని వలన నిద్రలేమి సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. అంతే కాకుండా మొబైల్ రేడియో ఫ్రీక్వెన్సీ రేడియేషన్‌ను విడుదల చేస్తుంది. ఇది క్యాన్సర్ కారకమని, దీని వలన చాలా ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంటుంది. అందువలన నైట్ టైమ్‌లో మొబైల్ ఫోన్‌కు చాలా దూరంగా ఉండాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరిస్తుంది. అంతే కాకుండా స్మార్ట్ ఫోన్ పక్కనే పెట్టుకొని పడుకోవడం వలన నరాల బలహీనత. నడుము నొప్పి, మెడ నొప్పి, క్యాన్సర్, చెవుడు, మెదడులో రేడియేషన్ వలన ప్రాణాంతకమైన గ్లియోమో అనే కణితులు ఏర్పడటం ఇది మెదడు క్యాన్సర్‌కు దారితీయడం లాంటిది జరుగుతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. అందువలన సాధ్యమైనంత వరకు స్మార్ట్ ఫోన్‌కు చాలా దూరంగా ఉండాలని వారు చెబుతున్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక





# 'హరి హర వీర మల్లు' గెస్ట్‌లు వీర...

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ ప్రధాన పాత్రలో నటించిన చారిత్రక యాక్షన్ డ్రామా 'హరి హర వీర మల్లు'. ఈ నెల జులై 24న దేశవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానున్న విషయం తెలిసిందే. ఇప్పటికే విడుదలైన ట్రైలర్‌కి విశేషమైన స్పందన లభించగా, సినిమా కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ సినిమాలో పవన్ కల్యాణ్ యోధుడిగా కనిపించనున్నాడు. ఇక చిత్ర విడుదల తేదీ దగ్గరపడుతుండటంతో చిత్రబృందం ప్రమోషన్లను వేగవంతం చేసింది. అయితే ఇప్పటివరకు పవన్ కల్యాణ్ ఎలాంటి ప్రమోషనల్ ఈవెంట్‌లో పాల్గొనలేదు. ఈ నేపథ్యంలో ప్రీరిలీజ్ ఈవెంట్లను భారీ స్థాయిలో నిర్వహించాలని మేకర్స్ సీరియస్‌గా ప్లాన్ చేస్తున్నారు. జులై 17న ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో జరగనున్న ఈవెంట్‌కు ముఖ్య అతిథిగా ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ హాజరుకానున్నట్టు సమాచారం. ఈ కార్యక్రమానికి యోగితో పాటు రాష్ట్ర మంత్రులు, భోజ్‌పురి సినీ ప్రముఖులు కూడా హాజరయ్యే అవకాశం ఉంది. ఈ కార్యక్రమం ద్వారా ఉత్తర భారతంలో సినిమాపై హైప్ క్రియేట్ చేయాలని యూనిట్ లక్ష్యంగా పెట్టుకుంది. దీని తర్వాత జూలై 19న తిరుపతిలో మరో భారీ ఈవెంట్ ప్లాన్ చేస్తున్నారు. ఈ వేడుకకు ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా విచ్చేసే అవకాశం ఉంది. ఆయనతో పాటు మరికొంతమంది రాష్ట్ర మంత్రులు కూడా ఈ ప్రీరిలీజ్ ఫంక్షన్‌లో పాల్గొనన్నారని తెలుస్తోంది. హరిహర వీరమల్లు చిత్రానికి జాగర్లమూడి క్రిష్ దర్శకత్వం వహించగా, కథ నిర్మాణంలో జ్యోతి కృష్ణ కూడా భాగంగా ఉన్నారు. నిధి అగర్వాల్ హీరోయిన్‌గా నటించగా, ఆస్కార్ విజేత ఎంఎం కీరవాణి సంగీతం అందించారు. దయాకర్ రావు మరియు ఏఎం రత్నం నిర్మించిన ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. పవన్ కల్యాణ్ కెరీర్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందుతున్న 'హరి హర వీర మల్లు' చిత్రం సాంఘిక సందేశంతో పాటు చారిత్రక నేపథ్యాన్ని మిళితం చేస్తూ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది.

# ఎప్పుడూ నా వెంటే ఉన్నారు.. : సమంత



సమంత తానా సభలకు వెళ్లారు. ఈ విషయాన్ని ఓ వీడియో ద్వారా అభిమానులతో పంచుకున్నారు. అక్కడికి చేరుకున్నాక అభిమానులు చూపించిన ప్రేమ పట్ల భావోద్వేగానికి లోనయ్యారు. "నేను ఎక్కడికి వెళ్లినా, ఏం చేసినా, ఏ పరిశ్రమలో పనిచేసినా.. 'తెలుగు ప్రేక్షకులు నన్ను చూసి గర్వపడతారా? లేదా?' అనే ఆలోచిస్తాను. ఇన్నేళ్ల ప్రయాణంలో నాకు మద్దతుగా నిలిచినందుకు ప్రతి ఒక్కరికీ రుణపడి ఉంటాను. మీరంతా నాకంటూ కొక ఐడెంటిటీ, కుటుంబాన్ని ఇచ్చారు" అంటూ భావోద్వేగానికి లోనయ్యారు సమంత. ఆమె 'తానా' సభలకు వెళ్లారు. ఈ విషయాన్ని ఓ వీడియో ద్వారా అభిమానులతో పంచుకున్నారు. అక్కడికి చేరుకున్నాక అభిమానులు చూపించిన ప్రేమ పట్ల భావోద్వేగానికి లోనయ్యారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ "తానా వేడుకల్లో పాల్గొనడానికి 15 ఏళ్లు పట్టిందంటే నమ్మలేకపోతున్నా. ప్రతి ఏడాది తానా, ఇక్కడ ఉన్న తెలుగువారి గురించి వింటూనే ఉంటాను. నా తొలి చిత్రం 'ఏమాయ చేసావె' నుంచి నన్ను మీ మనిషిలా , మీలో ఒకరిగా చూస్తున్నారు. నాపై ఎంతో ప్రేమను చూపించారు. మీ ప్రేమాభిమానాలకు ధన్యవాదాలు చెప్పడానికి నాకు ఇన్ని ఏళ్లు పట్టింది" అంటూ తల వంచి నమస్కారం చేశారు. సినీ కెరీర్ గురించి చెబుతూ "నటనా జీవితం ఎంతో బావుంది. నటిగా మంచి స్థానంలో ఉన్నాను. ఇప్పుడు నిర్మాతగా కూడా కెరీర్ ప్రారంభించా. ట్రాలాలా పేరుతో నిర్మాణ సంస్థను మొదలుపెట్టా. 'శుభం'తో తొలి అడుగు వేశా. నార్త్ అమెరికాకు చెందిన తెలుగువారు మా చిత్రాన్ని ఎంతగానో ఆదరించారు, ప్రశంసల వర్షం కురిపించారు. మంచి సక్సెస్ అందించారు. జీవితంలో ఎలాంటి నిర్ణయం తీసుకున్నా.. ఏదైనా తప్పు చేసినా.. మీరు ఎప్పుడూ నా వెంటే ఉన్నారు. అందుకు గర్వపడుతున్నా. మీరంతా నాకొక ఐడెంటిటీ, కుటుంబాన్ని ఇచ్చారు. 'ఓబేబీ' సినిమా మిలియన్ డాలర్ క్లబ్‌లోకి చేరడం మీవల్లే సాధ్యమైంది. ప్రాంతాలను బట్టి మీరు నాకు దూరంగా ఉండొచ్చు.. కానీ మీరెప్పటికీ నా మనసులోనే ఉంటారు" అంటూ ఆమె భావోద్వేగానికి లోనై కంటతడి పెట్టుకున్నారు.



# హంగర్ కామెడీ ఎంటర్‌టైనర్ 'బకాసుర రెస్టారెంట్'

హాస్యనటుడు ప్రవీణ్ ప్రధానపాత్రలో రూపొందుతున్న హంగర్ కామెడీ ఎంటర్‌టైనర్ 'బకాసుర రెస్టారెంట్'. వైవా హర్ష టైటిల్‌రోల్ పోషించారు. కృష్ణభగవాన్, షైనింగ్ ఫణి, కేజీఎఫ్ గరుడరామ్ కీలక పాత్రధారులు. ఎస్.జె.శివ దర్శకుడు. లక్ష్మయ్య ఆచారి, జానార్దన ఆచారి నిర్మాతలు. హాస్యనటుడు ప్రవీణ్ ప్రధానపాత్రలో రూపొందుతున్న హంగర్ కామెడీ ఎంటర్‌టైనర్ 'బకాసుర రెస్టారెంట్'. వైవా హర్ష టైటిల్‌రోల్ పోషించారు. కృష్ణభగవాన్, షైనింగ్ ఫణి, కేజీఎఫ్ గరుడరామ్ కీలక పాత్రధారులు. ఎస్.జె.శివ దర్శకుడు. లక్ష్మయ్య ఆచారి, జానార్దన ఆచారి నిర్మాతలు. చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమా విడుదలకు సిద్ధమైంది. ప్రచారంలో భాగంగా ఈ సినిమా టైటిల్ ర్యాప్ సాంగ్‌ను మేకర్స్ విడుదల చేశారు. బ్లాక్‌బస్టర్ డైరెక్టర్ అనిల్ రావిపూడి ఈ పాటను లాంచ్ చేసి చిత్ర యూనిట్‌కు శుభాకాంక్షలు అందించారు. త్వరలో విడుదల కానున్న ఈ చిత్రానికి కెమెరా: బాలసరస్వతి, సంగీతం: వికాస్ బడిస, నిర్మాణం: ఎస్.జె.మూవీస్.

# వేణుస్వామితో నిధి అగర్వాల్ పూజలు..! కెరియర్ గాడిలో పడేనా..?



టాలీవుడ్ యంగ్ హీరోయిన్ నిధి అగర్వాల్ వార్తల్లో నిలిచింది. ప్రముఖ జ్యోతిష్యుడు వేణుస్వామితో ఆమె ప్రత్యేక పూజలు చేయించుకుంది. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. నిధి ప్రస్తుతం పవన్ కల్యాణ్ సరసన 'హరిహర వీరమల్లు మూవీ'లో నటిస్తున్నది. ఈ మూవీ త్వరలోనే విడుదల కానున్నది. ఈ క్రమంలోనే నిధి అగర్వాల్ పూజల వీడియో బయటకు రావడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. మూవీ విజయవంతమై కెరియర్ గాడిలో పడాలని వేణుస్వామితో పూజలు చేయించినట్లుగా తెలుస్తున్నది. నిధి అగర్వాల్ 2017లో హిందీ సినిమాతో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. 2018లో సవ్యసాచి చిత్రంతో టాలీవుడ్‌కు పరిచయమైంది. ఆ తర్వాత పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో రామ్ హీరోగా తెరకెక్కిన ఇస్మార్ట్ శంకర్ మూవీతో మంచి గుర్తింపును తెచ్చుకుంది. ఆ తర్వాత పలు చిత్రాల్లో నటించినా అంతగా కలిసిరాలేదు. ప్రస్తుతం నిధి చేతిలో రెండు భారీ ప్రాజెక్టులున్నాయి. పవన్ హరిహర వీరమల్లు ఈ నెల 24న విడుదల కానున్నది. ఇక ప్రభాస్ సరసన 'రాజాసాబ్' మూవీలో నటిస్తున్నది. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ జరుపుకుంటున్నది. ఈ రెండు సినిమాలపైనే నిధి ఆశలు పెట్టుకున్నది. రెండు సినిమాలు తన కెరియర్‌లో కీలమని భావిస్తున్నది. ఈ క్రమంలోనే వేణుస్వామితో పూజలు చేయించినట్లు తెలుస్తున్నది. గతంలోనూ వేణుస్వామిని నిధి అగర్వాల్ సంప్రదించింది. ఆయన సలహాలు, సూచనలు పాటించిందని.. ఆ తర్వాత మంచి ఆఫర్లు వచ్చినట్లుగా ఇండస్ట్రీ వర్గాలు పేర్కొంటున్నాయి. తాజాగా మరోసారి ఆయనతో పూజలు చేయించుకున్నట్లు భావిస్తున్నారు.


గతంలో పలువురు హీరోయిన్లు సైతం వేణుస్వామితో పూజలు చేయించుకున్నారు. నేషనల్ క్రష్ రష్మిక మందన్నా, డిపుల్ హయతి, యాంకర్ అషురెడ్డితో సహా పలువురు సైతం ఈ జాబితాలో ఉన్నారు. ఇదిలా ఉండగా.. నిధి అగర్వాల్ మరో కీలక ప్రాజెక్టును దక్కించుకున్నట్లు సమాచారం. త్రివిక్రమ్, విక్టరీ వెంకటేశ్ కాంబోలో ఓ మూవీ రాబోతున్నది. ఈ మూవీ ప్రీ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నట్లు తెలుస్తున్నది. ఈ మూవీకి 'వెంకట రమణ కేరాఫ్ ఆనంద నిలయం' టైటిల్‌ను సైతం ఖరారు చేసినట్లు ప్రచారం జరుగుతున్నది. అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. అయితే, ఈ మూవీలో నిధి అగర్వాల్ ఒక హీరోయిన్‌గా తీసుకున్నట్లు తెలుస్తున్నది. మరో హీరోయిన్‌గా త్రిషను తీసుకున్నారని టాక్ ఇండస్ట్రీలో జోరుగా నడుస్తున్నది. ఈ మూవీ వచ్చే ఏడాది సమ్మర్‌లో రిలీజ్ చేయాలని ప్లాన్ చేసినట్లు సమాచారం.

# దీపికా పదుకొణే రేర్ రికార్డ్



దీపికా పదుకొణే బాలీవుడ్ లో స్టార్ హీరోయిన్ గా రాణించడమే కాదు.... అంతర్జాతీయంగానూ ఖ్యాతిని గడిస్తోంది. బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణే సైతం ప్రియాంక చోప్రా మాదిరి అంతర్జాతీయ స్థాయిలో కీర్తి ప్రతిష్ఠలను సంపాదించుకుంటోంది. బాలీవుడ్ స్టార్ హీరోయిన్ గా రాణిస్తున్న దీపికా పదుకొణే కు ఏ భారతీయ నటికి దక్కని గౌరవం లభించింది. హాలీవుడ్ వాక్ ఆఫ్ ఫేమ్ స్టార్ 2026 కు దీపిక ఎంపికయ్యింది. ఈ విషయాన్ని హాలీవుడ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధికారికంగా ప్రకటించింది. ఈ జాబితాలో డెమి మూర్, ఎమిలీ బ్లంట్, రాచెల్ మెక్ ఆడమ్స్, స్టాన్లీ టక్కీ లాంటి హాలీవుడ్ ఆర్టిస్టులతో పాటు దీపికా పదుకొణే పేరు కూడా ఉండటం ఆమె అభిమానులను ఆనంద డోలికల్లో ముంచెత్తేలా చేసింది. హాలీవుడ్ వాక్ ఆఫ్ ఫేమ్ స్టార్ 2026 కింద 35 మంది ప్రతిభావంతులను ఎంపిక చేయగా, అందులో దీపికా పదుకొణే కూ చోటు దక్కింది. వినోద రంగంలో విశేషమైన కృషి చేసిన సందర్భంలో వీరిని ఎంపిక చేసినట్టు హాలీవుడ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ వెల్లడించింది. ఇప్పటికే దీపికా పదుకొణే 2018లో టైమ్స్ మేగజైన్ రిలీజ్ చేసిన 100 మోస్ట్ ఇన్ ఫ్లుయెన్షియల్ పీపుల్ జాబితాలో ఉంది. అలానే 2022లో ఫిఫా వరల్డ్ కప్ ను ఆవిష్కరించి యావత్ ప్రపంచ క్రీడాభిమానుల దృష్టిలోనూ దీపికా పడిరది. 2023లో దీపికా పదుకొణే ఆస్కార్ అవార్డుల ప్రదానోత్సవంలో 'ఆర్ఆర్ఆర్' మూవీలోని నాటు నాటు సాంగ్ ను ఆడియెన్స్ కు పరిచయం చేసింది. ఇక సినిమాల విషయానికి వస్తే... మొదటిసారి తెలుగులో 'కల్కి 2898 ఎ.డి'లో చేసిన దీపికా దాని సీక్వెల్ లోనూ నటిస్తోంది. అలానే అల్లు అర్జున్, అట్లీ కాంబోలో తెరకెక్కబోతున్న యాక్షన్ మూవీలో దీపికా హీరోయిన్ గా నటిస్తోంది.

# మహేశ్ బాబుకు లీగల్ నోటీసులు



రియల్ ఎస్టేట్ సంస్థకు ప్రచారకర్తగా వ్యవహరిస్తున్న మహేశ్‌బాబుకు తాజాగా రంగారెడ్డి జిల్లా వినియోగదారుల కమిషన్ నోటీసులు జారీ చేసింది. ఓ రియల్ ఎస్టేట్ సంస్థ సాయిసూర్య డెవలపర్స్ కు ప్రచారకర్తగా వ్యవహరిస్తున్న సినీనటుడు మహేశ్‌బాబుకు తాజాగా రంగారెడ్డి జిల్లా వినియోగదారుల కమిషన్ నోటీసులు జారీ చేసింది. సదరు సంస్థ నిర్వాహకులు లేఔట్‌లో అన్ని అనుమతులున్నాయని ప్రచారం చేసుకున్నారని, మహేశ్ బాబు ఫొటో ఉన్న బ్రోచర్‌లోని వెంచర్‌లో ఉన్న ప్రత్యేకతలకు ఆకర్షితులమై ప్లాటు కొనుగోలు చేశామని ఓ వైద్యురాలితోపాటు మరో వ్యక్తి తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. నిర్వాహకుల మాటలు నమ్మి బాలాపూర్ గ్రామంలో చెరొక ప్లాటు కొనుగోలుకు రూ.34.80 లక్షల చొప్పున చెల్లించామన్నారు.ఆ తర్వాత అసలు లేఔట్ కూడా లేదని తెలుసుకొని తమ డబ్బు తిరిగివ్వాలని ఒత్తిడి చేయడంతో సంస్థ ఎండీ సతీష్ చంద్రగుప్తా పలు వాయిదాల్లో చెరి రూ.15 లక్షలు మాత్రమే చెల్లించారని బాధితులు పేర్కొన్నారు. మహేశ్‌బాబు ఫొటో ఉన్న బ్రోచర్‌ను చూపుతూ లేని వెంచర్‌లో ప్లాట్లను విక్రయించి సాయిసూర్య డెవలపర్స్ తమను మోసం చేసిందని, వారిపై చర్యలు తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా వినియోగదారుల ఫోరంలో ఫిర్యాదు చేశారు. ఈ కేసుకు సంబంధించి మెస్సర్స్ సాయి సూర్య డెవలపర్స్ సంస్థను మొదటి ప్రతివాదిగా, యజమాని కంచర్ల సతీష్ చంద్రగుప్తాను రెండో ప్రతివాదిగా, ప్రచారకర్త సినీనటుడు మహేశ్‌బాబును మూడో ప్రతివాదులుగా పేర్కొన్న ఫోరం వారికి నోటీసులు జారీ చేసింది. నోటీసులు అందుకున్న వారు సోమవారం వ్యక్తిగతంగా గానీ న్యాయవాదుల ద్వారా గానీ హాజరు కావాల్సి ఉంది. ఇదిలాఉంటే.. సాయి సూర్య డెవలపర్స్ ప్రకటనల్లో నటించినందుకు మహేశ్ బాబుకు రూ.5.9 కోట్లు పారితోషికం చెల్లించారు. అందులో రూ.2.5 కోట్లు నగదు రూపంలో ఇచ్చారు. ఈ మధ్యజరిగిన ఈడీ సోదాల్లో ఈ విషయం వెల్లడికావడంతో మహేశ్‌బాబును విచారణకు రావాలని ఈడీ నోటీసు జారీ చేయగా షూటింగ్‌లో బిజీగా ఉన్నందున విచారణకు రాలేనని సినీ హీరో మహేశ్‌బాబు ఈడీ అధికారులకు లేఖ పంపారు. దీంతో ఇప్పుడు మరోసారి మహేశ్‌కు నోటీసులు ఇచ్చారు.

# తెలుగులో తమిళం 'డీఎన్‌ఏ' మూవీ



తమిళంలో ఘన విజయం సాధించిన 'డీఎన్ఏ' మూవీ తెలుగులో 'మై బేబీ' పేరుతో ఈ నెల 11న విడుదల కానుంది. ప్రేమిస్తే, జర్నీ, షాపింగ్‌మాల్, పిజ్జా వంటి విజయవంతమైన అనువాద చిత్రాలను తెలుగు ప్రేక్షకులకు అందించిన నిర్మాత సురేశ్ కొండేటి ఈ 'మై బేబీ'ని కూడా తెలుగులో విడుదల చేస్తున్నారు.

అధర్వ మురళి, నిమిషా సజయన్ జంటగా నటించిన ఈ క్రైమ్ థ్రిల్లర్‌కి నెల్సన్ వెంకటేసన్ దర్శకుడు. 2014లో ఒక సాఫ్ట్‌వేర్ ఆర్కిటెక్ట్ జీవితంలో జరిగిన దుర్ఘటన నేపథ్యంలో ఈ కథ సాగుతుందని, గ్రిప్పింగ్ స్క్రీన్‌ప్లేతో రూపొందిన భావోద్వేగపూరిత కథాంశమిదని మేకర్స్ చెబుతున్నారు. ఎస్.కె.పిక్చర్స్ ద్వారా ఈ సినిమా విడుదల కానుంది.


తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక




# ఆసియా పారా ఛాంపియన్‌షిప్‌లో హర్విందర్ సింగ్ డబుల్ ధమాకా..

ఆసియా పారా ఛాంపియన్‌షిప్‌లో భారత స్టార్ హర్విందర్ సింగ్ డబుల్ ధమాకాతో అదరగొట్టాడు. పోటీల చివరి రోజు ఏకంగా మూడు స్వర్ణాలతో భారత్‌ను పట్టికలో రెండో స్థానంలో నిలిపాడు. వ్యక్తిగత రికర్వ్, మిక్స్‌డ్ డబుల్స్‌లో మాజీ వరల్డ్ నంబర్ 1 అయిన హర్విందర్ రాణించడంతో ఈసారి భారత్ మూడు స్వర్ణాలు, మూడు రజతాలు, మూడు కాంస్యాలు గెలుపొందింది. ఆతిథ్య చైనా అగ్రస్థానంతో టోర్నీని ముగించింది. ఆదివారం పురుషుల రికర్వ్ ఫైనల్లో హర్వింద్ చైనా ఆర్చర్‌కు చెక్ పెట్టాడు. అనంతరం రికర్వ్ మిక్స్‌డ్ పోటీలో హర్విందర్, భావనా జోడీ చైనా జంటను ఓడిరచి పసిడి పతకం సాధించింది. థాయ్‌లాండ్ ఆర్చర్ హనెరచాయ్ నెట్‌సిరీని రెండో స్థానానికి పరిమితం చేసిన హర్విందర్ మూడో గోల్డ్ ఖాతాలో వేసుకున్నాడు.

# వరల్డ్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్ హక్కులకు సిద్ధమవుతున్న భారత్ ..!



ఒలింపిక్స్ హక్కుల కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్న భారత్ మరో మెగా టోర్నీ నిర్వహణ దిశగా పావులు కదుపుతోంది. 2036 విశ్వక్రీడల హక్కుల కోసం ప్రయత్నిస్తూనే.. మరోవైపు ప్రతిష్టాత్మక వరల్డ్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్ ఆతిథ్యానికి ఇండియా సిద్ధమవుతోంది. రెండేళ్లకోసారి జరిగే ఈ మెగా క్రీడా పండుగకు హోస్ట్‌గా ఉండాలనే ఉద్దేశంతో 2029, 2031 ఎడిషన్లకు బిడ్డింగ్ వేయనుంది భారత్. వచ్చే ఏడాది సెప్టెంబర్‌లో లో ఆతిథ్యమిచ్చే దేశాల పేర్లను ప్రపంచ అథ్లెటిక్ సమాఖ్య ఖరారు చేయనుంది. ఈ నేపథ్యంలోనే భారత బృందం రెండిరటో ఒక్కటోర్నీ రైట్స్ అయినా సాధించేందుకు శతవిధాలా ప్రయత్నిస్తోంది. ఈ విషయాన్ని ఆదివారం జాతీయ అథ్లెటిక్ సమాఖ్య అధికార ప్రతినిధి అడిల్లె సుమరివిల్లా ధ్రువీకరించాడు. వరల్డ్ అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఉపాధ్యక్షుడిగా పనిచేసిన అడిల్లె బెంగళూరులో జూన్ 5న జరిగిన నీరజ్ చోప్రా క్లాసిక్ తొలి సీజన్ ప్రారంభోత్సవానికి విచ్చేశాడు. ఈ సందర్భంగా ఆయన భారత్‌లో వరల్డ్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్ నిర్వహణ సాధ్యాసాధ్యాలపై స్పందించాడు. 'వరల్డ్ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్స్ పోటీలకు ఆతిథ్యం ఇవ్వాలనుకుంటున్నాం. అందుకే.. 2029, 2031 ఎడిషన్లకు బిడ్డింగ్ వేయాలనుకుంటున్నాం. అయితే.. తదుపరి హోస్ట్ ఎంపిక ప్రక్రియ మొదలవ్వడానికి ఇంకా సమయం ఉంది. కాబట్టి మేము పక్కాగా హోస్టింగ్ రైట్స్ కోసం ప్రయత్నిస్తాం. హక్కులు దక్కించుకున్న దేశాల పేర్లను 2026 సెప్టెంబర్‌లో డబ్ల్యూఏఎఫ్ వెల్లడిస్తుంది. సో.. మాకు ఈ రెండిటిలో ఏదో ఒక టోర్నీ ఆతిథ్యానికి ఆమోదం లభించినా సంతోషమే. మరో విషయం.. మేము ఇప్పటికే జూనియర్ వరల్డ్ ఛాంపియన్‌షిప్స్ 2028 రైట్స్ కోసం అవసరమైన అన్ని పత్రాలు సమర్పించాం' అని అడిల్లె వివరించాడు.


# సాక్షి 'పసిడి' పంచ్.. రజతంతో మెరిసిన మీనాక్షి, పూజ

యూత్ వరల్డ్ ఛాంపియన్ సాక్షి విశ్వ వేదికపై మరోసారి తన పంచ్ పవర్ చూపించింది. అస్తానా వేదకగా జరుగుతున్న వరల్డ్ బాక్సింగ్ కప్‌లో స్వర్ణం కొల్లగొట్టింది. ఆదివారం ఏకపక్షంగా సాగిన ఫైనల్లో యొస్లినే పెరెజ్(అమెరికా) మట్టికరిపించిన 24 ఏళ్ల సాక్షి దేశానికి తొలి పసిడి అందించింది. అయితే.. మరో ముగ్గురు బాక్సర్లు మాత్రం నిరాశపరిచారు. మీనాక్షి(48 కిలోలు), పూజా రాణి(80 కిలోలు), జుగ్నూ(85 కిలోలు)లు రజతంతో సరిపెట్టుకున్నారు. బ్రెజిల్ వేదికగా జరిగిన మొదటి వరల్డ్ బాక్సింగ్ కప్ ఎడిషన్‌లో ఒకే ఒక పసిడి, రజతంతో తిరిగొచ్చింది భారత బృందం. కానీ, ఈసారి మాత్రం మన బాక్సర్లు అమితంగా రాణించి 11 పతకాలు ఖాయం చేశారు. 54 కిలోల విభాగంలో వరుసగా ప్రత్యర్థులను చిత్తు చేసిన సాక్షి పసిడి పోరులో యొస్లినే పెరెజ్‌పై అటాకింగ్ గేమ్‌తో విరుచుకుపడిరది. పదునైన పంచ్‌లతో అమెరికా బాక్సర్‌ను ఓడిరచి పసిడి పతకంతో దేశం గర్వపడేలా చేసింది సాక్షి.

# భారత స్క్వాడ్‌లో మను, స్వప్నిల్..




ఒలింపిక్ విజేత మను భాకర్ మరో టోర్నీలో మెరిసేందుకు సిద్ధమవుతోంది. పారిస్ విశ్వక్రీడల్లో రెండు కాంస్యాలతో చరిత్ర సృష్టించిన మను 16వ ఎడిషన్ ఆసియా ఛాంపియన్‌షిప్స్‌లోనూ పతకంతో మురిసిపోవాలనుకుంటోంది. కజకిస్థాన్ వేదికగా ఆగస్టులో జరుగబోయే ఈ మెగా ఈవెంట్లో రెండు విభాగాల్లో పోటీ పడనుందీ షూటర్. హైదరాబాద్ అమ్మాయి ఇషా సింగ్ 25 మీటర్ల పిస్టల్ ఈవెంట్లో, పారిస్‌లో కాంస్యం గెలుపొందిన స్వప్నిల్ కుసాలే సత్తా చాటాలనుకుంటున్నారు. సోమవారం జాతీయ రైఫిల్ సంఘం ప్రకటించిన స్క్వాడ్‌లోని 35 మందిలో రెండు కేటగిరీల్లో బరిలోకి దిగనున్న ఏకైక షూటర్ మనునే కావడం విశేషం. జాతీయ రైఫిల్ సంఘం సోమవారం ఆసియా ఛాంపియన్‌షిప్స్‌లో 15 ఈవెంట్ల కోసం 35 మందిని ఎంపిక చేసింది. మూడు మిక్స్‌డ్ టీమ్ పోటీల్లోనూ భారత బృందం పాల్గొననుంది. మహిళల విభాగంలో మను కాకుండా ఒలింపియన్ అంజుమ్ మౌద్గిల్(50 మీటర్ల రైఫిల్ త్రీపొజిషన్), పురుషుల విభాగంలో వరల్డ్ ఛాంపియన్ రుద్రాంక్ష్ పాటిల్ ఫేవరెట్లుగా బరిలోకి దిగనున్నారు. మిగతావాళ్లలో ఐశ్వర్య ప్రతాప్ సింగ్(0 మీటర్ల రైఫిల్ త్రీపొజిషన్), సౌరభ్ చౌదరీ(10 మీటర్ల ఎయిర్ పిస్టల్), కినన్ చెనాయ్ (మెన్స్ ట్రాప్)లు కూడా పతకంపై గెలిచే అవకాశాలున్నాయి. వీళ్లతో పాటు మెహులీ గోష్, కిరన్ జాదవ్ సైతం తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు.

# దేశవాళీలో కొత్త జట్టుతో చేరిన షా..!



భారత క్రికెటర్ పృథ్వీ షా ఈసారి దేశవాళీ క్రికెట్‌లో కొత్త జట్టుకు ఆడనున్నాడు. ఈమధ్యే నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ అందుకున్న షా ముంబైతో సుదీర్ఘ అనుబంధాన్ని తెంచుకున్న షా సోమవారం మహారాష్ట్ర టీమ్‌లో చేరాడు. షా రాకను స్వాగతించిన మహారాష్ట్ర క్రికెట్ సంఘం ఎక్స్‌లో ఒక పోస్ట్ పెట్టింది. ఈ చిచ్చరపిడుగుకు 100 నంబర్ జెర్సీని కేటాయించింది ఎంసీఏ. ఫస్ట్ క్లాస్‌లో, ఐపీఎల్‌లో షా అనుభవం తమ జట్టుకు ఎంతో ఉపకరిస్తుందని ఎంసీఏ అధ్యక్షుడు రోహిత్ పవార్ వెల్లడించాడు. త్వరలో ఆరంభం కానున్న దులీప్ ట్రోఫీ, రంజీ ట్రోఫీలో మహారాష్ట్ర తరఫున షా బరిలోకి దిగనున్నాడు. రుతురాజ్ గైక్వాడ్ సారథ్యంలో చెలరేగి ఆడేందుకు సిద్ధమవుతున్నాడీ హిట్టర్. దేశవాళీలో తన ఆటకు సానబెట్టుకోవడంలో ఎంతో సాయపడిన ముంబై జట్టుrకు షా కృతజ్ఞతలు తెలిపాడు. 'గత ఏడాది కాలంగా ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొన్నా. ప్రస్తుతం నా కెరియర్ దృష్ట్యా మహారాష్ట్ర జట్టుతో చేరడం నిజంగా నాకు ఎంతో ఉపయోగపడుతుందని భావిస్తున్నా. క్రికెటర్‌గా నేను మరింత మెరుగవుతాననే నమ్మకం ఉంది. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో నాకు పలు అవకాశాలు కల్పించిన ముంబై క్రికెట్ సంఘానికి ధన్యవాదాలు' అని షా తెలిపాడు.




# చరిత్ర సృష్టించిన కెన్యా అథ్లెట్ 13 నిమిషాల్లోనే 5 వేల మీటర్లు...

ట్రాక్ మీద తన ఆధిపత్యాన్ని చాటిన కెన్యా అథ్లెట్ బియట్రిక్ చెబెట్ చరిత్ర సృష్టించింది. 5 వేల మీటర్ల పరుగును కేవలం 13 నిమిషాల్లోనే పూర్తి చేసి వరల్డ్ రికార్డు నెలకొల్పింది. పారిస్ ఒలింపిక్స్ లో స్వర్ణ పతకాలతో మెరిసిన ఆమె ఈసారి 5 వేల మీటర్ల పరుగును కేవలం 13 నిమిషాల్లోనే పూర్తి చేసి వరల్డ్ రికార్డు నెలకొల్పింది. అమెరికాలోని యుగెనేలో శనివారం జరిగిన ప్రొఫెంటెన్ క్లాసిక్ లో చెబెట్ చిరుతలా దౌడు తీసింది. ప్రత్యర్థులను ఆశ్చర్యానికి గురి చేస్తూ గమ్యస్థానం వైపు దూసుకెళ్లిన ఆమె 13 నిమిషాల 58.06 సెకన్లలో లక్ష్యాన్ని చేరుకుంది. సంచలన వేగంతో పరుగు తీసిన చెబెట్ ఇథియోపియా రన్నర్ గుడాఫ్ సెగే పేరిట ఉన్న రికార్డును బ్రేక్ చేసింది. రెండేళ్ల క్రితం ఇదే వేదికపై గుడాఫ్ 14:00.21 టైమింగ్‌తో 5 వేల మీటర్ల పరుగును పూర్తి చేసింది. పారిస్ ఒలింపిక్స్‌లో చెబెట్ దేశానికి రెండు గోల్డ్ మెడల్స్ అందించింది. 5 వేల, 10 వేల మీటర్ల పరుగులో పసిడి పతకంతో కెన్యా గర్వపడేలా చేసింది. గత నెలలో రోమ్‌లో 5 వేల మీటర్ల రన్‌లో పాల్గొన్న ఆమె 14:06.39 టైమింగ్‌తో రేసును ముగించింది. ఈసారి ప్రెఫొంటెన్ క్లాసిక్‌లో తన ప్రదర్శనను మెరుగుపర్చుకున్న చెబెట్ రికార్డులు బద్దలు కొడుతూ విజేతగా నిలిచింది.

# బీహార్ బుల్లెట్ ఆకాశ్‌దీప్ చరిత్ర సృష్టించాడు




ఆకాశ్‌దీప్ ప్రస్తుత భారత క్రికెట్‌లో ఓ సంచలనం! దిగ్గజ బౌలర్ బుమ్రా గైర్హాజరీలో ఇంగ్లండ్‌తో రెండో టెస్టులో చోటు దక్కించుకున్న ఈ బీహార్ కుర్రాడు వచ్చిన అవకాశాన్ని రెండు చేతులా ఒడిసిపట్టుకున్నాడు. హైదరాబాదీ స్పీడ్‌స్టర్ సిరాజ్ జతగా బర్మింగ్‌హామ్‌లో వికెట్ల వేట కొనసాగించాడు. నిర్జీవమైన పిచ్‌పై బంతిని ఇరువైపులా స్వింగ్ చేస్తూ ఇంగ్లండ్ బ్యాటర్లకు పట్టపగలు చుక్కలు చూపించాడు. వైవిధ్యమైన పేస్‌తో ప్రపంచ మేటి బ్యాటర్‌గా వెలుగొందుతున్న రూట్‌తో పాటు పలువురు ఇంగ్లండ్ బ్యాటర్ల వికెట్లు తీసి ఔరా అనిపించుకున్నాడు.

ఆకాశ్ కెరీర్‌ను ఓసారి పరిశీలిస్తే.. బర్మింగ్‌హామ్‌కు ముందు బర్మింగ్‌హామ్ తర్వాత అన్నట్లు ఉంటుంది. 58 ఏండ్ల తర్వాత బర్మింగ్‌హామ్‌లో టీమ్‌ఇండియా బోణీ కొట్టడంలో ఈ బీహారీ బాబుదే కీలక భూమిక. ఇంగ్లండ్ గడ్డపై చేతన్‌శర్మ తర్వాత టెస్టుల్లో 10 వికెట్లు తీసిన రెండో భారత బౌలర్‌గా నిలిచిన ఆకాశ్ క్రికెట్ ప్రస్థానం ఒడిదొడుకుల పయనం. అసలు క్రికెట్ అంటేనే పెద్దగా పరిచయం లేని బీహార్‌లోని దెహ్రీలో డిసెంబర్ 15, 1996లో ఆకాశ్ జన్మించాడు. రెక్కాడితే డొక్కాడని కుటుంబం నుంచి వచ్చిన ఆకాశ్‌కు క్రికెట్ అంటే ఎనలేని ఇష్టం. 2011వన్డే ప్రపంచకప్‌లో మహేంద్ర సింగ్ ధోనీ విన్నింగ్ సిక్స్ చూసి క్రికెట్‌పై మరింత మక్కువ పెంచుకున్న ఈ యువ క్రికెటర్‌కు తగిన ప్రోత్సాహం దొరకలేదు. ఏదైనా పనిచేస్తే గానీ రోజు గడవని స్థితిలో తండ్రి నుంచి ఎలాంటి మద్దతు లభించలేదు. కానీ అతడు ఆటపై మక్కువతో బీహార్ నుంచి పనికోసం బెంగాల్‌కు రావడం అతని క్రికెట్ కెరీర్‌కు నాందిపడింది. 2010లో దుర్గాపూర్‌కు వచ్చిన ఆకాశ్.. తన అంకుల్ సహాయంతో స్థానిక క్రికెట్ క్లబ్‌లో చేరాడు. అక్కడి నుంచి అంచలంచెలుగా ఎదుగుతున్న క్రమంలో రెండు నెలల వ్యవధిలో తండ్రితో పాటు సోదరున్నీ కోల్పోవాల్సి వచ్చింది. సరైన వైద్య సౌకర్యాలు లేని కారణంగా ఆప్తులను కోల్పోయిన ఆకాశ్ మూడేండ్ల పాటు క్రికెట్‌కు పూర్తిగా దూరమయ్యాడు.

ఆ తర్వాత కోల్‌కతాలో యునైటెడ్ క్లబ్ ద్వారా సీఏబీ సెకండ్ డివిజన్ లీగ్‌లో అరంగేట్రం చేశాడు. అక్కడి నుంచి బెంగాల్ అండర్23 జట్టులోకి వచ్చాడు. అనతికాలంలోనే బెంగాల్ మూడు ఫార్మాట్లలో కీలక బౌలర్‌గా ఎదిగాడు. 2019లో రంజీ రన్నరప్‌గా నిలిచిన బెంగాల్ జట్టులో ఆకాశ్ 35 వికెట్లతో సత్తాచాటాడు. ఇలా ఫార్మాట్ ఏదైనా బెంగాల్ తరఫున అదరగొడుతూ 2021 ఐపీఎల్ వేలంలో ఆర్‌సీబీతో చేరాడు. దేశవాళీలో ఆకాశ్ అద్భుత ప్రదర్శనను పరిగణనలోకి తీసుకున్న సెలెక్టర్లు జాతీయ జట్టులో అవకాశం కల్పించారు. 2024 ఫిబ్రవరిలో రాంచీ వేదికగా ఇంగ్లండ్‌తో మ్యాచ్ ద్వారా అత డు టెస్టుల్లో అరంగేట్రం చేశాడు. ఇప్పటి వరకు 8మ్యాచ్‌లాడిన ఈ 28 ఏండ్ల క్రికెటర్ 28.60 సగటుతో 25 వికెట్లు పడగొట్టాడు.

**అక్కకు అంకితం:**

బర్మింగ్‌హామ్ టెస్టులో తన 10 వికెట్ల ప్రదర్శనను ఆకాశ్‌దీప్.. తన అక్కకు అంకితం చేశాడు. క్యాన్సర్ కోసం ప్రస్తుతం చికిత్స తీసుకుంటున్న తన అక్క కండ్లలో ఆనందం కోసమేనని ఉబికి వస్తున్న కన్నీటితో అతడు చెప్పుకొచ్చాడు. మ్యాచ్ ముగిసిన తర్వాత పుజారతో ఇంటర్వ్యూలో ఆకాశ్ తన మనసులోని మాటను పంచుకున్నాడు. గత కొన్ని నెలల నుంచి తన అక్క క్యాన్సర్ కోసం చికిత్స తీసుకుంటుందని, ఆమె త్వరలో కోలుకోవాలని ఆశిస్తున్నట్లు భావోద్వేగానికి గురయ్యాడు. ఓవైపు మనసులో మెలితిప్పే బాధను అనుభవిస్తూ అతను భారత్‌కు అందించిన అపూర్వ విజయాన్ని అందరూ కొనియాడుతున్నారు.

**జూనియర్ షమీ!**

ఆకాశ్‌దీప్‌ను అప్పుడే అందరూ జూనియర్ షమీ అంటూ పొగుడుతున్నారు. కచ్చితమైన వేగానికి స్వింగ్ జోడిస్తూ వికెట్ల వేట కొనసాగించే షమీని తలపిస్తున్నాడని అందరూ అభినందనలు కురిపిస్తున్నారు. బుల్లెట్ లాంటి బంతులతో వికెట్లను విరగ్గొట్టే షమీ లాగే ఇంగ్లండ్‌తో రెండో టెస్టులో ఆకాశ్.. ఇంగ్లీష్ బ్యాటర్లను క్లీన్‌బౌల్డ్ చేసిన తీరు ఫ్యాన్స్‌కు కనులవిందుగా మారింది. ఇంగ్లండ్ పేసర్లంతా కలిసి 593 పరుగులిచ్చి 9 వికెట్లు తీస్తే.. ఒక్క ఆకాశే 187 పరుగులతో 10 వికెట్లు పడగొట్టి సత్తాచాటాడు. ఇందులో 7 వికెట్లు క్లీన్‌బౌల్డ్ కావడం విశేషం.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2023/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in